కాబట్టి ఈ పవిత్రమైన చట్టసభలను కాపాడుకోవాలంటే ముందు దీనిని కాపాడుకోవాలి. దీంట్లో ఎంత స్పష్టంగా చెబుతున్నారంటే " We the people of India, having solemnly resolved to constitute India into a sovereign, socialist, secular, democratic, republic and to secure to all its citizens justice, social, economic and political, liberty of thought, expression, belief , faith and worship, equality of status and opportunity and to promote among them all fraternity assuring the dignity of the individual and the unity and integrity of the nation in our Constituent Assembly, this 26th day of November 1949 do hereby adopt, enact and give to ourselves this Constitution. "

భారతదేశ ప్రజాస్వామ్యం ఏ విధంగా బ్రతకాలనే అంశాన్ని ఈ దేశంలో ఉన్నటువంటి కులాలు, మతాలు, పుట్టిన ప్రతి బిడ్డను ఈ ప్రభుత్వాలు ఏ రకంగా గౌరవించాలనే అంశాన్ని ఒక్క కాగితంలోనే చాలా స్పష్టంగా చెప్పారు. దీనిని తప్పనిసరిగా మనందరం ఫాలో కావలసిన అవసరమున్నది. దీనికి భిన్నంగా ఎవరైనా చట్టాలు తీసుకొని వస్తే దానిని వ్యతిరేకించాల్సిన ఆవశ్యకత ఉన్నది. దీనిని వ్యతిరేకించడం కోసం దేశ వ్యాప్తంగా పెద్దఎత్తున అనేక సభలు, సమావేశాలు జరిగాయి. ఈ రాష్ట్రంలో కూడా దీనిని వ్యతిరేకిస్తూ శాంతియుత వాతావరణంలో కేంద్రం తీసుకొచ్చిన చట్టం సరైంది కాదని తెలియజెప్పడం కోసం ఈ ప్రభుత్వాన్ని కాంగ్రెస్ పార్టీగా మేము పర్మీషన్ అడిగితే ఎందుకో ఆనాడు దయలేని ఈ ప్రభుత్వం పర్మీషన్ ఇవ్వలేదు. కానీ ఈరోజు రాష్ట్రప్రభుత్వం ముందుకొచ్చి NPRకు వ్యతిరేకంగా ఒక తీర్మానం చేద్దామని చెప్పినందుకు నేను సంతోషిస్తూ ఈ తీర్మానాన్ని స్వాగతిస్తున్నాను. కానీ కేవలం తీర్మానంతో ఈ సమస్యకు పరిష్కారం దొరుకుతుందని అనుకుంటే అది కరెక్ట్ కాదు. ఎందుకంటే ఈ సభ ద్వారా గతంలో చాలా తీర్మానాలు చేసి పంపించాము. ఉదాహరణకు మన రాష్ట్రం ఏర్పడిన తరువాతనే ఖమ్మం జిల్లాలోని దాదాపు రెండు లక్షల ఎకరాలు ఆంధ్రప్రదేశ్

ప్రభుత్వానికి అప్పజెప్పొద్దు, ఆ రాష్ట్రానికి తరలించొద్దు, అక్కడ లక్షలాది మంది గిరిజన సోదరులు నివశిస్తున్నారు. కాబట్టి మాకే ఉండాలని ఏకగ్రీవంగా తీర్మానం చేసి కేంద్ర ప్రభుత్వానికి పంపినప్పటికీ నరేంద్ర మోదీ గారి ప్రభుత్వం నిర్దాక్షిణ్యంగా ఆ రెండు లక్షల ఎకరాలను ఆర్డినెన్స్ ద్వారా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి అప్పజెప్పింది. అలాగే ఆ తరువాత వచ్చిన కేటగిరైజేషన్ ఆఫ్ ఎస్.సి రిజర్వేషన్‌కు సంబంధించి కూడా తీర్మానం చేసి పంపించాం. కానీ ఎటువంటి రిజల్ట్స్ కేంద్రం నుంచి రాలేదు. నేను ఈ ఉదాహరణలు ఎందుకు చెబుతున్నానంటే ఈ తీర్మానాలతో పని జరగదు. ఇది ఆపాలంటే తప్పనిసరిగా ఒక ప్రత్యేకమైన జి.ఓను ఈ రాష్ట్రంలో జారీ చేయాలి. ఎందుకంటే NPRకు సంబంధించి ఆల్‌రెడీ రాష్ట్ర ప్రభుత్వం ఈ జిల్లాలలో ఉన్నటువంటి కలెక్టర్లందరికీ ఎన్యూమరేషన్‌కు సంబంధించి తీసుకోవాల్సిన చర్యల గురించి ఇప్పటికే ఆదేశాలివ్వడం వలన ఆయా జిల్లా కలెక్టరేట్లలో ఆ అధికారి ఈ డ్యూటీలు వేసిన సిబ్బందిని పిలిచి వారికి ట్రైనింగ్ ఇవ్వడంతోబాటు NPRలో ఇంకా ఏమేం యాడ్ చేసి తీసుకొని రావాలనే సమాచారానికి సంబంధించిన బుక్‌లెట్ కూడా ఇచ్చారు. ఈ ప్రాసెస్ మూవ్ అయింది కాబట్టే ఆ బుక్‌లెట్‌లో ఉన్న దానిని ఆపాలి, ప్రాసెస్ ఆపాలంటే తప్పనిసరిగా కేంద్ర ప్రభుత్వం ముందుకొచ్చి ప్రత్యేకంగా ఒక జి.ఓ ఇష్యూ చేయాలి. ఆ రకమైన జి.ఓను ఈ రాష్ట్ర ప్రభుత్వం మనం NPRకు సంబంధించి ఆల్‌రెడీ ఇష్యూ చేసిన బుక్‌లెట్‌లో పేరెంట్స్‌కు సంబంధించిన సమాచార కాలమ్స్‌ను తొలగిస్తూ ఆ కాలమ్స్ లేకుండా మిగతా ఎన్యూమరేషన్ చేసే కార్యక్రమాన్ని చేపట్టడం వంటి దానికి సంబంధించి స్పెసిఫిక్‌గా ఒక జి.ఓను ఇష్యూ చేయకపోతే ఇది ఆగదు. ఇది ఆగకపోతే ఇప్పటివరకు ఈ ప్రభుత్వం సభలో ప్రవేశపెట్టిన తీర్మానానికి విలువైన సమయం, ముఖ్యమంత్రి గారి ఆవేదన లేదంటే మిత్రులు అక్బరుద్దీన్ ఓవైసీగారి ఆవేదన గానీ లేదంటే ఇంకొక మిత్రుడి ఆవేదన గానీ లేదంటే నా ఆవేదన గానీ ఆగకపోగా, ఇది కేవలం మాటలకే పరిమితమై పోతుంది.

1.20 మ. సభలో చర్చకు మాత్రమే పరిమితమైపోతుంది. అంతిమంగా దీనిని logical endకి తీసుకొని రావాలి. లాజికల్ ఎండ్‌కి తీసుకురావాలంటే రాష్ట్ర ప్రభుత్వం యొక్క తీర్మానంతోపాటు ఈ జీ.ఓ.ను విడుదుల చేసి ఎన్యూమరేషన్ ప్రాసెస్‌ని ఆపేటువంటి కార్యక్రమం చేయవలసిందిగా కోరుతున్నాను. అవసరం అనుకుంటే, కేరళ ప్రభుత్వం విడుదల చేసినటువంటి ఇలాంటి జి.ఓ.ను మన రాష్ట్రంలో జారీ చేస్తే బాగుంటుంది. ఈ జీవో ప్రతిని తమరికి పంపిస్తున్నాను.

(జి.ఓ. ప్రతులను గౌరవ సభాపతి గారికి అందజేయడం జరిగింది)

తప్పనిసరిగా ఈ జి.ఓ. ను గౌరవ ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకువచ్చి, దీనిపైన చర్యలు తీసుకోవలసిందిగా తమరిని కోరుతున్నాను. ఇది చేయకుండా మనం ఎవరం ఏమీ చేయలేము. ఇప్పటికే ప్రాసెస్ ప్రారంభించబడింది. దానిని ఎవరూ ఆపలేనటువంటి పరిస్థితి. ఆపాలంటే ఇదొక్కటే శరణ్యం. అది చేస్తారని ఆశిస్తూ , కేంద్ర ప్రభుత్వం మన తీర్మానాన్ని పరిగణలోకి తీసుకొని తప్పనిసరిగా ఈ NPRకి సంబంధించిన కాలాన్ని వాళ్ళు కూడా తొలగించాలని, తొలగించకపోతే NRC అమలు చేయడం వల్ల ఈ దేశంలోని ఆదివాసీలు, దళితులు, మైనారిటీస్, బిసిలు అందరము పెద్దఎత్తున నష్టపోతారని తెలియజేస్తున్నాను. మేమందరం కూడా మా దేశం ఏమిటి అని చెప్పి వెతుక్కోవాల్సిన ఒక దౌర్భాగ్యమైన పరిస్థితి మా అందరికీ ఏర్పడుతుంది.

అప్పుడు మేము ఏ దేశానికి పోవాలో తెలియక ఆ detention centersలో బ్రతకలేక చచ్చేటువంటి పరిస్థితి వస్తుంది. కాబట్టి, అటువంటి పరిస్థితులు రానీయకుండా మీరు చర్యలు తీసుకుంటారని ఆశిస్తూ, ఈ తీర్మానాన్ని సమర్థిస్తూ ఈ జి.ఓ.ను విడుదల చేయాలని కోరుతూ, ధన్యవాదాలు.

శ్రీ బాల్క సుమన్:- అధ్యక్షా, CAA, NPR, NRCపై గౌరవ ముఖ్యమంత్రి గారు ప్రవేశపెట్టినటువంటి తీర్మానాన్ని నేను పూర్తిస్థాయిలో సమర్థిస్తున్నాను. వారు మాట్లాడిన

సందర్భంలో చాలా స్పష్టంగా సామాన్య జనంలో ఉన్నటువంటి అనుమానాలు వాటన్నింటినీ ఇక్కడ ప్రస్తావించడం కూడా జరిగింది. భారతదేశానికి సంబంధించి మన దేశ founding fathers ఏ ఆలోచన విధానంతోని ఈ దేశానికి సంబంధించి నియమాలు, నిబంధనలు రూపొందించారో, దానికి వ్యతిరేకంగా ఇప్పటి కేంద్ర ప్రభుత్వం ఏ రకంగా ప్రవర్తిస్తుందో దానివల్ల సామాన్య ప్రజానీకం ఏ రకంగా ఇబ్బందులు పడబోతున్నారో అన్ని విషయాలు గౌరవ ముఖ్యమంత్రి గారు సోదాహరణంగా వివరించడం జరిగింది.

అధ్యక్షా, ఈ సందర్భంగా కొన్ని అంశాలు మీద్వారా ప్రజానీకం దృష్టికి తీసుకురాదలచుకున్నాను. అధ్యక్షా, ఇది నేను మీకు చెప్పబోయేది Constitution of India Preamble. ఇందాక పెద్దలు భట్టి విక్రమార్క గారు మాట్లాడుతూ, చాలా స్పష్టంగా చెప్పారు. "We, the people of India, having solemnly resolved to constitute India into a sovereign, socialist, secular, democratic, republic and to secure to all its citizens ...." అయితే దురదృష్టం ఏమిటంటే, 70 సంవత్సరాల స్వాతంత్ర్య చరిత్రలో, 70 సంవత్సరాల తరువాత మళ్లీ మేము భారతీయ పౌరులం అని నిరూపించుకోవాల్సిన దుస్థితి ఈరోజు భారతీయ జనతా పార్టీ నేతృత్వంలోని ప్రభుత్వం వల్ల ఈ దేశంలో సామాన్య ప్రజానీకానికి, దేశ ప్రజానీకానికి అందరికి కూడా కలగడం దురదృష్టకరం.

భారత రాజ్యాంగం గానీ, 1955 పౌరసత్వ చట్టం ఎక్కడా కూడా మతం ఆధారంగా పౌరసత్వాన్ని ఇవ్వడం గానీ, తిరస్కరించడం గానీ ఎక్కడా ప్రతిపాదించలేదు. అదేవిధంగా రాజ్యాంగంలోని ఆర్టికల్-8 విదేశాల్లో నివశిస్తున్న భారతీయ సంతతికి చెందినవారు పౌరసత్వం పొందేవిధంగా అది తెలియజేస్తుంది, దీనిలో మతం ఆధారంగా లేదు. ఆర్టికల్-14 ప్రకారం చట్టం ముందు అందరూ సమానులే. ఆర్టికల్-15 ప్రకారం మతం, జాతి, కులం, లింగం మరియు పుట్టిన ప్రాంతం ఆధారంగా వివక్ష చూపడం నిషిద్ధం. ఆర్టికల్-21 గౌరవంగా జీవించే హక్కును కల్పిస్తుంది. ప్రస్తుత పౌరసత్వ చట్టం ఈ ఆర్టికల్స్ అన్నిటిని violate చేస్తుంది.

బాధ్యత కలిగినటువంటి కేంద్ర ప్రభుత్వం, కేంద్ర మంత్రులు ఈ రకమైనటువంటి చట్టాన్ని చేసి దేశంలో విభజన రాజకీయాలకు, ఈ దేశంలో ఒక సెక్షన్ ఒకవైపు నెట్టేసేటువంటి, ఒక రకమైనటువంటి రాజకీయం చేయడాన్ని ఇవాళ దేశ మేధావి వర్గం గానీ, దేశంలో Progressive thinkersగా ఉన్నటువంటి ఎవరు కూడా సమర్ధించడం లేదు. ముఖ్యంగా ఈ NRC వల్ల దళితులు, ఆదివాసీలు, మహిళలు, సంచార జాతుల వాళ్లు, మైనారిటీలు వీళ్లంతా తీవ్రంగా ఇబ్బంది పడేటువంటి పరిస్థితి ఉంది. గౌరవ ముఖ్యమంత్రి గారు చెప్పినట్లు, అక్బరుద్దీన్ ఓవైసి గారు చెప్పినట్లు దేశంలోని నిజమైనటువంటి సమస్యల మీద దృష్టిపెట్టకుండా, దేశంలోని పేదరికాన్ని పారద్రోలకుండా, దేశంలోని ఆకలిని పారద్రోలడం గానీ, దేశంలోని నిరుద్యోగుల సమస్యల్ని పరిష్కరించడం గానీ, దేశంలోని బలహీన వర్గాలకు గృహ నిర్మాణాన్ని గానీ, గడచిన రెండు, మూడు సంవత్సరాల నుండి నెమ్మదించిన ఎకానమీని పెంపొందించడంలో చర్యలు తీసుకోవడంలో గానీ వీటన్నింటినీ పట్టించుకోకుండా polarization of vote bank రాజకీయాల కోసం ఈ రకమైనటువంటి చట్టాలు తీసుకురావడం నిజంగా ఇది భారతదేశ ప్రజానీకం ఎవ్వరు కూడా హర్షించడం లేదు.

అందుకనే, ఈ దేశంలోని అన్ని విశ్వవిద్యాలయాల్లో, కేంద్ర విద్యా సంస్థల్లో పెద్ద ఎత్తున విద్యార్థులంతా బయటకు వచ్చి నిరసనలు తెలుపుతున్నారు. ఢిల్లీ జవహర్‌లాల్ నెహ్రూ విశ్వ విద్యాలయంలో గానీ, మిగతా చాలా విశ్వవిద్యాలయాల్లో విద్యార్థులు ఓపికతో, సహనంతో చేస్తున్న దీక్షలు గానీ, నిరసన కార్యక్రమాల్ని తట్టుకునే శక్తిలేక సహించలేక వాళ్లమీద ఏరకంగా దాడులు చేస్తున్నారో మనం చూస్తున్నాం. కొంతమంది పెద్దలు, మేధావులు వారి అభిప్రాయాలను నిక్కచ్చిగా వెలిబుచ్చితే వారిమీద కూడా సోషల్ మీడియాలో గానీ, మీడియాలో గానీ అలాగే ఒక రకమైన భావజాలానికి అనుకూలమైనటువంటి వ్యక్తులు ఏ రకంగా మేధావి వర్గం మీద దాడి చేస్తున్నారో మనం చూస్తున్నాం. ఇటువంటి

పరిస్థితులు ఈ దేశంలో ఉత్పన్నమవుతున్న తరుణంలో గౌరవ ముఖ్యమంత్రి గారు ఒక దార్శనికుడిగా, ఒక విజ్ఞాన సంపత్తిగల వ్యక్తిగా, ఈ సందర్భంలో దేశానికి ఏది అవసరమో ఆలోచించే వ్యక్తిగా, సుదీర్ఘ రాజకీయ అనుభవం ఉన్నటువంటి వ్యక్తిగా కచ్చితంగా దీనికి సంబంధించి ఒక స్పష్టమైన ముందడుగు వేయాలని వారు నిర్ణయించుకున్నారు. కేసీఆర్ గారి బాటలో ఈ దేశం నడుస్తోంది. ఇప్పటికే ఏడెనిమిది రాష్ట్రాలు వాళ్ల శాసనసభల్లో ఈ చట్టానికి వ్యతిరేకంగా తీర్మానం చేయడం జరిగింది. కేసీఆర్ గారు కూడా తెలంగాణ రాష్ట్ర శాసనసభలో ఈ రకమైనటువంటి తీర్మానాన్ని వారు ప్రతిపాదించడం జరిగింది. ఈ తీర్మానాన్ని ఈ చట్టసభ సమర్థిస్తూ ముందుకు పోతుండడం, కచ్చితంగా ఇది దేశానికి మార్గనిర్దేశకం వహించినటువంటి ఒక అద్భుతమైనటువంటి అంశం అని తెలియజేస్తున్నాను.

కేంద్ర ప్రభుత్వం ఇస్తున్నటువంటి Skill India, Stand Up India and Khelo India నినాదాలు కాదు అధ్యక్షా, Dil India కావాలి. నిజమైనటువంటి మనసు ఉండి ఈ దేశంలోని ఆదివాసీలను, గిరిజనులను, దళితులను, మైనారిటీలను, రైతులను, మహిళలను, అన్ని కులాలను, అన్ని మతాల వాళ్లను ఒకే కోణంలో ఒకే రకంగా తమ బిడ్డలుగా చూసేటువంటి గొప్ప మనసు కేంద్ర ప్రభుత్వానికి, కేంద్రంలోని పాలక వర్గానికి, పెద్దలకు ఉండాల్సినటువంటి అవసరం ఉంది.

గడచిన 6 సంవత్సరాల్లో బిజెపి నేతృత్వంలోని ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలు ఏమిటి అధ్యక్షా? ఈ దేశంలోని రైతులకు ఒక్క మంచి పథకం ఉందా? అధ్యక్షా. తెలంగాణ రాష్ట్రంగా మేము గర్వంగా చెబుతాం. మా దగ్గర ఒక రైతుబంధు, రైతు బీమా, కాళేశ్వరం ప్రాజెక్టు ఉంది. మిషన్ భగీరథ ఉంది, ఆసరా పింఛన్లు ఉన్నాయి, కళ్యాణలక్ష్మి ఇలా దాదాపు ఒక 340 పథకాలు మేము చెప్పగలుగుతాం. కానీ, కేంద్ర ప్రభుత్వం ఇప్పటిదాకా ఈ దేశంలోని దళితులకు గానీ, గిరిజనులకు గానీ, ఆదివాసీలకు గానీ, మైనారిటీలకు గానీ, రైతాంగానికి సంబంధించి ఒక్కటంటే ఒక్క మంచి పథకమైనా తీసుకువచ్చిందా అధ్యక్షా? కాబట్టి, అసలైన సమస్యల మీద దృష్టి పెట్టకుండా ప్రజల దృష్టిని మరల్చుతూ, వేరే రకమైనటువంటి ఇలాంటి అంశాలను ముందుకు తీసుకుని వచ్చి విభజన రాజకీయాలు చేయడం కేంద్ర ప్రభుత్వానికి అసలే తగదని తెలియజేస్తున్నాను.

ఈ దేశాన్ని ఒక theocratic stateగా మార్చవద్దని తమరి ద్వారా కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతున్నాను. 1935లో జర్మనీ లాంటి దేశంలో ఎట్లయితే జింగోయిజం భావనలు ఉండేనో అటువంటి భావనలు ఈ దేశంలో పెచ్చరిల్లకుండా చూడాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వం మీద ఉందని తెలియజేస్తున్నాను.

కేంద్ర ప్రభుత్వం తప్పకుండా చేయాల్సిన రెండు పనులున్నాయని ప్రముఖ చరిత్ర కారుడు రామచంద్ర గుహ గారు చెప్పినారు. దేశానికి అయిన గాయాన్ని మాన్పడానికి, నమ్మకాన్ని ప్రజల్లో పెంపొందించడానికి వెంటనే NRCని రద్దు చేయడం మొదటి చర్య. CAA రాజ్యాంగస్ఫూర్తికి విరుద్ధంగా ఉంది. ఇది తెలివైన ప్రభుత్వం అయితే వెంటనే దానిని కూడా ఉపసంహరించుకోవాలని రెండవ పనిగా చెప్పారు. వారిలాగా చాలా మేధావులు, ప్రొగ్రేసివ్ థింకర్స్, చాలా రాష్ట్రాలు, అందరు కూడా దీని విషయంలో కేంద్రం పునరాలోచించాలని కోరుతున్న దరిమిలా తెలంగాణ శాసనసభ గౌరవ ముఖ్యమంత్రి గారి నేతృత్వంలో ఈ తీర్మానాన్ని చేస్తున్న దరిమిలా కేంద్ర ప్రభుత్వం దీనిని కచ్చితంగా పునఃసమీక్షించాలని కోరుతున్నాను.

అదేవిధంగా ఈ దేశంలోని దళితులు గానీ, ఆదివాసీలు గానీ, మైనారిటీలు గానీ, బడుగు బలహీన వర్గాలు ఎవరైతే బర్త్ సర్టిఫికెట్ లేనటువంటి వారు ఉన్నారో, దీనివల్ల ఇబ్బంది పడేటువంటి విషయాలను దృష్టిలో పెట్టుకొని దీనిని పునఃసమీక్షించుకోవాలని కోరుతున్నాను.

గుణం లేని వాడు కులం గొడుగు పడతాడు, మానవత్వం లేనివాడు మతం ముసుగు వేస్తాడు - జనులంతా ఒకటే కుటుంబం, జగమంతా ఒకటే నిలయమని గుర్రం జాషువా గారు చెప్పారు. ఆ దిశగా కేంద్ర ప్రభుత్వం, దేశమంతా ఒక వసుధైక కుటుంబంగా గొప్పగా పరిఢవిల్లే లాగా చూడాలని

కోరుతున్నాను. ప్రపంచమంతా కుగ్రామంగా మారినటువంటి ఈ పరిస్థితుల్లో మన బిడ్డలంతా పోయి గల్ఫ్ దేశాలల్లో, ఇతర దేశాల్లో ఉన్నారు. అక్కడి దేశాల వారు కూడా వీళ్లలాగా సంకుచితంగా ఆలోచిస్తే అక్కడి మన భారతీయుల బిడ్డల పరిస్థితి ఏమిటనేది గమనంలోకి తీసుకొని చాలా బ్రాడ్ మెంటాలిటీతో ఆలోచించాల్సిన అవసరం ఉందని తెలియజేస్తున్నాను.

భారతదేశ యువకుడిగా ఈ దేశంలో జరుగుతున్న పరిణామాల పట్ల ఒక ఉన్నత విద్యార్థిగా, ఒక రీసెర్చ్ స్కాలర్‌గా, ఒక చట్టసభలో ఉన్నటువంటి ప్రజాప్రతినిధిగా ఆందోళన చెందుతున్నాను. ఈ దేశంలో జరుగుతున్నటువంటి పరిణామాల పట్ల చాలామంది ఆందోళన చెందుతున్నారు. నిజాన్ని వినిపించేటువంటి ఒక మంచి స్వరం బయటకు వస్తే వాళ్ల మీద దేశద్రోహుల ముద్ర వేసేటువంటి విషయం. ఇదంతా కుడా మంచిది కాదు. నేను కూడా గతంలో పార్లమెంట్ సభ్యుడిగా పని చేశాను. Rural Development Standing Committee సభ్యుడిగా ఈ దేశంలోని దాదాపు 20 రాష్ట్రాలను సందర్శించడం జరిగింది. భిన్న స్వరూపాలు, భిన్న భౌగోళిక పరిస్థితులు, భిన్న వేష భాషలు, కులాలు, మతాల ఆధారంగా 70 సంవత్సరాలు ఉన్నటువంటి ఈ దేశం ఒకటిగా కలగలిపి ఈ ఏడు దశాబ్దాలుగా ఉన్నదంటే భారతదేశం యొక్క founding fathers వేసినటువంటి మంచి ఆలోచనలు, వారు తీసుకున్నటువంటి మంచి నిర్ణయాలు నెహ్రూ గారు గానీ, గాంధీ గారు గానీ, డా. బాబాసాహెబ్ అంబేద్కర్ గారు గానీ, మౌలానా అబుల్ కలాం ఆజాద్ లాంటి మేధావులు చూపినటువంటి దార్శనికత, వారు చూపినటువంటి కమిట్‌మెంట్ మాత్రమే ఈ దేశానికి అద్భుతమైనటువంటి రాజ్యాంగాన్ని ఇచ్చి మంచి నియమ నిబంధనలను పొందుపరచి ఈ దేశం ఒక్కటిగా ఏడు దశాబ్దాల తరువాత కలగలిపి ఉంచడానికి దోహదం చేస్తుంది. కాబట్టి, ఆ మహనీయుల మార్గ నిర్దేశకత్వంలో వాళ్లు చూపిన బాటలో ఒక సమున్నతమైనటువంటి భావనతో ముందుకు పోవాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వంలోని పెద్దలకు ఉంది. వాళ్లు ఆ రకంగా పోకున్నట్లయితే ఈరోజు మా శాసనసభ్యుల తరపున, తెలంగాణ ప్రజానీకం తరపున గౌరవ ముఖ్యమంత్రి గారిని కోరుతున్నాను. ఈ దేశానికి వారు నాయకత్వం వహించాల్సిన సమయం ఆసన్నమైంది. కచ్చితంగా ఈ CAA విషయంలో కేంద్ర ప్రభుత్వం మొండిగా ముందుకు పోతున్న తరుణంలో ఈ అంశంలో దేశానికి కేసీఆర్ గారు నాయకత్వం వహించాలి. ఒక దిశ, నిర్దేశం చూపెట్టి కచ్చితంగా దేశ ప్రజానీకాన్ని అంతా ఒక్కటిగా ముందుకు తీసుకొని పోయి దేశంలో జరుగుతున్న విభజన రాజకీయాలకు, ఒక వర్గాన్ని అణచివేసేటట్లు జరుగుతున్నటువంటి ఈ రకమైనటువంటి చర్యలకు అడ్డుకట్ట వేసేట్లుగా కేసీఆర్ గారు నాయకత్వం వహించాలని కోరుతున్నాను. నాకు అవకాశం ఇచ్చినందుకు మీకు కృతజ్ఞతలు తెలియజేస్తూ, జై తెలంగాణ, జైహింద్.

1.30
1.40
మ.

جناب ٹی راجا سنگھ (JANAB T.RAJA SINGH, GOSHAMAHAL CONSTITUENCY):

شکریہ اسپیکر صاحب! اگر ہم تاریخ کو اٹھا کر دیکھیں، جیسے پاکستان ہو یا افغانستان ہو یا بنگلہ دیش ہو، وہاں پر جو اقلیتیں تھیں، 1947ء میں پاکستان میں اقلیتیں 23% تھیں، لیکن جب 2011ء میں سروے کیا گیا تو وہ صرف 3.7% ہی رہ گئیں۔ بنگلہ دیش میں 1947ء میں جو اقلیتیں تھیں، وہ 22% تھیں، جبکہ وہ 2011ء میں 7.8% ہی بچی ہوئی ہیں۔ اسی طرح افغانستان میں 1992ء میں جو اقلیتیں تھیں، وہ تقریباً دو لاکھ تھیں، لیکن آج صرف 500 کی تعداد تک محدود ہو گئیں۔ ان سب کی تعداد جو کم ہوئی، یہ سب کہاں گئے؟ کیا ان کو زمین کھا گئی یا پھر آسمان انہیں نگل گیا؟ اس موضوع پر بھی غور کرنے کی ضرورت ہے۔ آج ہندوستان کے وزیر داخلہ امیت شاہ صاحب نے واضح طور پر کہا ہے کہ جو سی اے اے ہے، ہندوستان کے مسلمانوں وغیرہ کو اس سے ڈرنے کی ضرورت نہیں ہے۔ امیت شاہ صاحب نے کہا ہے کہ پاکستان، افغانستان اور بنگلہ دیش میں اقلیتوں پر جو ظلم ہوا ہے، اور وہ اقلیتیں جو ہندوستان میں آ چکی ہیں، ان کو شہریت دینے کا کام یہ سی اے اے کرے گا۔ آج انٹیلیجنس بیورو کے مطابق پاکستان، افغانستان اور بنگلہ دیش سے جو لوگ ہندوستان میں آ چکے ہیں، جیسے ہندو 25,447، سکھ 5,087، عیسائی 55 اور 2 پارسی، یہ لوگ ہندوستان میں پناہ گزینوں کی حیثیت سے زندگی گزار رہے ہیں۔ یہ قانون ان کو ہندوستان کی شہریت دینے کے لئے ہے۔ لیکن ہمارے یہاں کے سیاستدان اس پر اپنی

سیاست کررہے ہیں جس کی واقعی کوئی ضرورت ہی نہیں ہے۔ آج میں تلنگانہ اسمبلی میں کھڑے ہوکر یہ کہنا چاہوں گا کہ ہندوستان کے ہندو، مسلمان، ایس سی، ایس ٹی، بی سی یا دیگر اقلیتیں وغیرہ ہوں، ان سب سے اس قانون کا کوئی تعلق نہیں ہے۔ اگر کسی کو تھوڑا بھی کوئی مسئلہ پیش آئے تو میں راجا سنگھ تلنگانہ اسمبلی میں کھڑے ہوکر کہنا چاہوں گا کہ میں تلنگانہ چھوڑ کر چلا جاؤں گا۔ اگر کسی ایک شخص کو بھی اس قانون کی وجہ سے کوئی مسئلہ پیش آتا ہے، تو میں اپنے عہدہ سے استعفیٰ دے کر چلا جاؤں گا۔ دیکھئے، جب ایم آئی ایم والے بات کررہے تھے تو میں نے خلل پیدا نہیں کیا۔ ہر کسی کو اپنی بات پیش کرنے کا حق ہے۔ اگر کوئی مجھے disturb کریں گے تو میں confuse ہو جاؤں گا۔ ہم بھی تھوڑی بہت تیاری کرکے آتے ہیں۔ اسپیکر صاحب! آج بار بار این پی آر اور این آر سی کے بارے میں کہا جارہا ہے۔ ہندوستان میں جو بھی حکومت آتی ہے، ہندوستان میں کتنے لوگ رہتے ہیں، پچھلے ساٹھ سال سے ان کی مردم شماری اور این پی آر کا کام ہوتا ہے۔ پچھلے ساٹھ سال سے ہر دس سال میں یہ ہورہا ہے۔ 2011ء میں بھی ہوا تھا۔ اس وقت کسی نے نہ اس کے خلاف آواز اٹھائی اور نہ کسی نے مخالفت کی، لیکن جب بی جے پی کی مودی حکومت مردم شماری اور مواد جمع کرنے کا کام کرتی ہے تو ساری کی ساری اپوزیشن پارٹیاں اس کی مخالفت کرتی ہیں۔ ایسا کیوں ہوتا ہے؟ کیونکہ وہ سمجھتے ہیں کہ ہر چیز پر سیاست ہونا ضروری ہے۔ مرکزی وزیر پرکاش

جاوڈیکر صاحب نے واضح طور پر کہا ہے کہ این پی آر سے کسی کو ڈرنے کی ضرورت نہیں ہے۔ جو بھی آفیسر آپ کے گھر پر آئے گا، آپ کو جو ڈاٹا دینا ہے، وہ دیجئے، آپ سے کوئی اضافی سوال نہیں کیا جائے گا۔ وزیر داخلہ نے پریس میٹنگ بلا کر کہا کہ کسی کو سی اے اے اور این پی آر سے ڈرنے کی ضرورت نہیں ہے۔ اسپیکر صاحب! میں پریس نوٹ کی کاپی آپ کے پاس بھیج رہا ہوں۔ خاص طور پر ہندوستان کے ہمارے مسلم بھائیوں کو ڈرنے کی ضرورت نہیں ہے۔ ایسا بار بار کہا جانے کے بعد بھی اس موضوع پر سیاست کی جارہی ہے۔ آج کچھ لوگوں کی وجہ سے دنگے اور فسادات ہورہے ہیں۔ کچھ لوگ سیاسی فائدہ اٹھانے کے لئے اور اپنے آپ کو اور اپنی پارٹی کو ترقی دینے کے لئے ایسا کررہے ہیں۔ ان لوگوں کی وجہ سے کئی لوگ آج دنگوں اور فسادات میں مارے گئے۔ آج یہ لوگ آپ کی حکومت کی تعریف کررہے ہیں۔ آپ تاریخ کو اٹھا کر دیکھ لیجئے، یہ لوگ کبھی کسی کے وفادار نہیں رہے۔ آج سی اے اے، این پی آر اور این آر سی کی بات کی جاتی ہے۔ میں آپ کے ذریعہ سی ایم صاحب سے کہنا چاہوں گا کہ ابھی تو این آر سی پر عمل آوری کی بات تو سوچی بھی نہیں گئی ہے۔ تو پھر این آر سی پر کیوں یہاں بحث کی جارہی ہے؟ یہ بھی سوچنے کی ضرورت ہے۔ صاحب! آپ اپوزیشن کو ایک ایک گھنٹہ بات کرنے کا موقع دیتے ہیں، ہمیں بیس منٹ بھی نہ دیں تو کیسا ہوگا؟ صاحب! ہماری پارٹی ایک قومی پارٹی ہے، ہمیں کم از کم آدھا گھنٹہ تو بات کرنے کا موقع دیا جانا چاہئے۔ اتنا ظلم کیا جائے تو کیسا ہوگا صاحب؟ سب کو اپنی بات پیش کرنے کا موقع دیا جانا چاہئے۔ میں تلنگانہ اسمبلی کے ذریعہ کہنا چاہتا ہوں کہ ان قوانین سے، چاہے وہ سی اے اے، این پی آر یا این آر سی ہوں، آج اس ایوان کے ذریعہ جو کہا جارہا ہے کہ ایس سی، ایس ٹی، بی سی، ہندو وغیرہ کے نام لئے جارہے ہیں، یہ غلط ہے، یہ دھوکا دیا جارہا ہے۔ تلنگانہ کی عوام کو دھوکا دیا جارہا ہے۔ واضح طور پر کہا گیا کہ سی اے اے سے کسی مسلمان کو ڈرنے کی ضرورت نہیں ہے۔

శ్రీ వేముల ప్రశాంత్ రెడ్డి:- అధ్యక్షా, గౌరవ సభ్యులు రాజాసింగ్ గారు తెలంగాణ రాష్ట్ర ప్రజలను ధోకా చేస్తున్నారని మాట్లాడడం అనేది అన్‌పార్లమెంటరీ వర్డ్. కాబట్టి, ఆ మాటను రికార్డుల నుండి తొలగించాలని తమరిని నేను కోరుతున్నాను.

(At this juncture, Sri T.Raja Singh rushed to the Well of the House, speaking in favour of CAA, NPR and NRC).

جناب ٹی راجا سنگھ (JANAB T.RAJA SINGH, without mike): صاحب! اگر ہم کچھ بولتے ہیں، تو ریکارڈ میں سے نکالنے کی بات کی جاتی ہے۔ یہ غلط ہے صاحب! میں آپ کے ذریعہ سی ایم صاحب سے کہنا چاہوں گا کہ تلنگانہ کی عوام کو دھوکا دیا جارہا ہے۔ یہ لوگ حکومت کی تعریف کررہے ہیں۔ ان قوانین کے ذریعہ کسی مسلمان کو ڈرنے کی ضرورت نہیں ہے۔ یہ بات وزیر اعظم اور وزیر داخلہ نے واضح طور پر کہہ دیا ہے۔ اسپیکر صاحب! آپ سی ایم صاحب سے کہئے کہ وہ اس ایوان کو بتائیں کہ ایس سیز، ایس ٹیز، بی سیز اور اقلیتوں کو ان قوانین سے ڈرنے کی ضرورت نہیں ہے۔

جناب اسپیکر (MR.SPEAKER): راجا سنگھ صاحب! مہربانی کرکے آپ اپنی سیٹ پر جاکر بیٹھئے۔

శ్రీ కె. చంద్రశేఖరరావు:- అధ్యక్షా, సభ్యులు ఆ విధంగా చేయడం కరెక్ట్ కాదు. సభ్యులు తన స్థానం నుండి మాట్లాడవచ్చు. I request the Hon'ble Member to please go back to his seat.

(అంతరాయం)

ఈ విధంగా అంతరాయం నడుస్తూనే ఉంటుంది. అన్ని పార్టీల సభ్యులు చెప్పిన అంశాలను నేను విన్నాను. వాళ్ల డిమాండ్లను విని నోట్ చేసుకున్నాను. దయచేసి రిజల్యూషన్ పాస్ చేయాల్సిందిగా తమరిని కోరుతున్నాను.

MR.SPEAKER:- Discussion on the Government Resolution is completed. I request

the Leader of the House to pass the Government Resolution. The question is:

"That this House resolves there have been concerted attempts to tinker with the inclusive and non-religious nature of Indian citizenship through the Citizenship Amendment Act, 2019, National Population Register and, the National Register of Citizens. Besides violating principles of equality, non-discrimination, secularism, this concerted attempt will also endanger the lives of vulnerable groups who do not possess adequate documentary proof of citizenship. Moreover, there are serious questions as to the legality and Constitutionality of CAA, NPR and NRC.

The Parliamentary enactment of Citizenship Amendment Act, 2019 ("CAA") has created grave apprehensions among various sections of society that it is a prelude to the National Population Register which will lead to a nationwide National Register of Citizens.

For the first time in India, the CAA introduced a religious test to acquire Indian citizenship while also providing for an accelerated path to citizenship for non-Muslim citizens of Afghanistan, Pakistan and Bangladesh.

There have been protests across India, against enactment of CAA, and the proposed implementation of NPR and NRC.

The State of Telangana, being a multicultural and diverse State, has seen unified, peaceful protests against CAA, NPR and NRC cutting across political, cultural, religious and class lines.

The Government of India has decided to prepare and update the National Population Register from 1st April 2020 to 30th September 2020 and directed the Registrar General and Census Commissioner to conduct field work for house to house enumeration for collection of information relating to all persons, who are residing within the jurisdiction of the local registrar.

There are apprehensions among all sections of citizenry, especially the economically weaker sections and illiterate persons that they will be required to show documentary proof of citizenship as well as of their parents. It is also feared that the disproportionate impact will be felt most by Dalits, Adivasis, backward classes and linguistic as well as religious minorities.

The Indian National Movement was a convergence of various beliefs, thoughts and ideas. Upon Independence, our founders embraced diversity, pluralism and secularism in the Constitution. The enactment of CAA has raised concerns that by introducing a religious test for citizenship, the Act insults the memory of India's founders, who consciously chose not to incorporate a 'racial principle' or 'Religious Principle' in the provisions applicable to citizenship.

The Act makes people belonging to certain religions eligible for Indian citizenship while excluding other persons solely on the basis of religion. Citizenship on the basis of religion violates not only the principle of equality enshrined in Article 14 of the Constitution, but also the principle of secularism, which constitutes the Basic structure of the Constitution of India. By discarding "secularism" and "equality before law" in our citizenship laws, a theocratic state may be institutionalized.

Hence, the enactment of CAA calls for a combined effort from all Indians, regardless of religious beliefs, to protect our founding values and preserve secularism in the Republic of India.

The CAA must be understood in combination with the National Population Register ("NPR").

The NPR is purportedly being conducted under the Citizenship (Registration of Citizens and issue of National Identity Card) Rules, 2003 ("the Rules").

The Ministry of Home Affairs Annual Report (2018-19) states that "National Population Register is the first step towards the creation of the National Register of Indian Citizens" ("NRC").

According to statements by Ministers of Government of India as well as Government of Assam, the CAA is to be used in order to protect non-Muslims who may have been excluded

from the NRC in Assam, and in future, in the rest of India.

Therefore, this is nothing less than an attempt to fundamentally alter and undermine the non-religious nature of Indian citizenship.

The rules were purportedly made under Section 14A of the Citizenship Act, 1955. However, the Citizenship Act, 1955 does not permit or require the creation of a National Population Register. Moreover, while the rules were notified on 10th December 2003, Section 14A came into effect only on 3rd December, 2004.

Thus, there are valid concerns as to the legality and constitutionality of NPR and NRC. While the said Rules carry a penalty for non-disclosure of Information for NPR, a Minister on behalf of the Government of India stated that the disclosure of Information is "voluntary" and "not mandatory."

Therefore, there is confusion even as to the mandatory nature of NPR.

The said Rules place a heavy burden on all residents of India to prove their citizenship through a discretionary procedure that permits any person to be marked as a 'doubtful citizen' and permits any citizen to file an objection against the inclusion of any name in the NRC.

In view of the above considerations, there are genuine apprehensions among the public as to the legal validity, and negative impact of NPR, which is the first step towards NRC.

Furthermore, confusion over whether NPR is mandatory or not is likely to cause widespread confusion and misinformation. In addition to this, the conflation of NPR and Census exercise has resulted in endangering the integrity and safety of the Census exercise. It is essential that data collection under the Census Act, 1948 is not harmed as a result of the justified mass anxiety against NPR.

In view of the apprehensions among a large section of people in India, the Legislative Assembly of Telangana resolves to urge the **Government of India** to amend the Citizenship (Amendment) Act, 2019 in order to remove all references to any religion or to any foreign country.

Further, this House expresses concern over the proposed implementation of NPR & NRC which may result in exclusion of large number of people.

This House, accordingly urges the Government of Telangana to take all necessary steps to safeguard the people of Telangana from exercises such as NPR and NRC."

(PAUSE)

The Motion was carried and the Resolution was adopted.

MR. SPEAKER:- The House is adjourned for lunch break.

(Then the House adjourned at 1.44 p.m, for lunch break)

2.40 మ.

(The House Re-assembled at 2.45 PM)

(Hon'ble Speaker in the Chair)

MR.SPEAKER:- Please resume your seats.

ANNOUNCEMENT

MR.SPEAKER:- I am to announce to the House that as per the proviso to Rule 41 of the Rules of Procedure and Conduct of Business in the Telangana Legislative Assembly, answers to **28** Starred Questions and **3** Un-starred Questions, which were not included in the lists till 16.03.2020, are placed on the Table of the House. They shall form part of the proceedings of the House.

I am also to announce to the House that in respect of the Starred and Un-starred Questions, which were admitted and communicated to the Departments for which answers have not been received, the Ministers concerned are directed to furnish replies directly to the Members under intimation to the Legislature Secretariat.

GOVERNMENT BILLS:

Telangana Appropriation Bill, 2020 (Bill No.5 of 2020):

MR. SPEAKER:- I request the Minister for Finance to introduce the Telangana Appropriation Bill, 2020 (L.A.Bill No.5 of 2020).

SRI T. HARISH RAO:- Speaker Sir, I beg to move:

"That leave be granted to introduce the Telangana Appropriation Bill, 2020 (Bill No.5 of 2020)."

MR. SPEAKER:- Motion moved. The question is:

"That leave be granted to introduce the Telangana Appropriation Bill, 2020 (Bill No.5 of 2020)."

(PAUSE)

The Motion was carried and the Bill was introduced.

MR.SPEAKER:- Now, I request the Minister for Finance to move the Motion for taking into consideration the Telangana Appropriation Bill, 2020 (Bill No.5 of 2020).

SRI T. HARISH RAO:- Speaker Sir, I beg to move:

"That the Telangana Appropriation Bill, 2020 (Bill No.5 of 2020) be taken into consideration."

Telangana Appropriation (No.2) Bill, 2020 (Bill No.6 of 2020):

MR. SPEAKER:- Motion moved. I also request the Minister for Finance to introduce the Telangana Appropriation (No.2) Bill, 2020 (L.A.Bill No.6 of 2020)

SRI T. HARISH RAO:- Speaker Sir, I beg to move:

"That leave be granted to introduce the Telangana Appropriation (No.2) Bill, 2020 (Bill No.6 of 2020)."

MR. SPEAKER: Motion moved. The question is:

"That leave be granted to introduce the Telangana Appropriation (No.2) Bill, 2020 (Bill No.6 of 2020)."

(PAUSE)

The Motion was carried and the Bill was introduced.

MR.SPEAKER:- I request the Minister for Finance to move the Motion for taking into consideration the Telangana Appropriation (No.2) Bill, 2020 (Bill No.6 of 2020).

SRI T. HARISH RAO:- Speaker Sir, I beg to move:

"That the Telangana Appropriation (No.2) Bill, 2020 (Bill No.6 of 2020) be taken into consideration."

MR. SPEAKER:- Motion moved. I request the Minister to explain the aims, objects and salient features of both the Bills.

శ్రీ టి.హరీష్ రావు (సిద్ధిపేట):- అధ్యక్షా, గౌరవ సభానాయకులు రిప్లై సమయంలో సమాధానం చెబుతారు. అప్రాప్రియేషన్ బిల్లు మీద సభ్యులు తమ సూచనలు అభిప్రాయాలు ఇవ్వాల్సిందిగా కోరుతున్నాను.

MR. SPEAKER:- Now, discussion on consideration of both the Bills.

SRI MOHD. MOAZAM KHAN (BAHADURPURA):- Before I speak on the Appropriation Bills, 2020, I would like to congratulate the Hon'ble Chief Minister Janab K. Chandrasekhar Rao, Hon'ble Speaker Sahab, Legislative Affairs Minister Sahab and all other Ministers for the successful conduct of the Budget Session. Apart from general discussion on the State Budget, we had fruitful discussions on all the 40 demands for grants, which were passed by the Assembly last night. As the sittings of the House were curtailed in view of the Corona Virus pandemic, the question hours were dispensed with to transact the official business yesterday and today. I would request that written answers shall be sent to the Members who had posed the questions but which could not be taken up due to curtailment of the Session. Yesterday evening, the Finance Minister Janab Harish Rao Sahab presented the Supplementary Estimates for the Financial Year 2019-2020. Apart from the State Budget of Rs.1,46,492 crores for 2019-20 presented during September 2019 in the House, the Supplementary Estimates for the current year amount to Rs.25,257 crores and only 15 days remaining for the closure of the Financial Year.

2.50 మ. Speaker Sir, when the Demands for various Departments for 2020-21 were discussed, our Members had raised many important issues and wanted the Ministers to respond. We could not get positive response on some of the issues. Hence, I would like to seek the response of the Hon'ble Chief Minister

and the Hon'ble Finance Minister on some of these issues raised by AIMIM.

I would request the Hon'ble Chief Minister to allocate Rs.10,000.00 crores out of the outlay of Rs.50,000.00 crores proposed for the comprehensive development of the Hyderabad Urban Agglomeration Area. The State Budget for 2020-21 provides Rs.10,000.00 crores for works and projects in the Hyderabad Urban Area and I request that Rs.2,000.00 crores out of this outlay shall be allotted for the Old City of Hyderabad. I request that a Meeting of MPs and Legislators be convened by the Hon'ble Minister for Municipal Administration at the earliest so that the proposals and projects for the five year period and for the next financial year may be discussed.

My Party had also requested the Municipal Administration Minister to convene a Meeting of MPs and Legislators of GHMC area to discuss the changes in the GHMC Act being contemplated by the Government to bring in the amendments that form part of the recently enacted Telangana Municipalities Act, 2019.

I would urge the Government to take steps for the reconstitution of Telangana State Wakf Board as there are vacancies of Members from the Assembly, Council, Parliament and State Bar Council.

The bankable schemes for Minorities are not effectively implemented for the last four years. Over 1.5 lakh applications are pending since 2016. I request that the poorest applicants should be disbursed Rs.50,000/- subsidy for micro schemes and the pending applications for schemes costing Rs.1.00 lakh or above should be re-assessed and cleared immediately. I also request the Government to entrust the training and skill development of Minority Youth through the Minorities Welfare Department to the National Academy of Construction and Setwin. I once again request the Government to start district study centers for Minority youth for recruitment tests and common entrance tests and upgrade the Minority Study Circle at Hyderabad into a Residential Coaching Centre.

I also request the State Government to take steps for effective implementation of Urdu as Second Official Language and to nominate an Urdu Scholar to the State Official Language Commission.

I would also urge the Government to expedite the construction of Two Bed Room Houses in GHMC area and take steps for allotment of these houses on priority basis. I urge the Hyderabad Metro Rail and the State Government to announce the time line for taking up and completing the works on the Old City stretch of the Metro Rail from Imlibun to Falaknuma.

Since the Government has decided to implement the reduced age limit for Aasara pensions for elderly persons from 65 years to 57 years from 1st of April 2020, I request the Government to call for applications from new eligible beneficiaries and process these expeditiously so that the pensions can be disbursed to them without any delay.

I hope that the Hon'ble Chief Minister and Hon'ble Finance Minister would respond to the AIMIM's suggestions and demands while replying to the Debate. On behalf of my Party AIMIM, I fully support the Appropriation Bills.

I thank the Hon'ble Speaker for giving me this opportunity.

శ్రీ చెన్నమనేని రమేష్(వేములవాడ):– అధ్యక్షా, గౌరవ ముఖ్యమంత్రి గారి నాయకత్వంలో గౌరవ ఆర్థికశాఖ మంత్రి హరీష్‌రావు గారు ప్రవేశపెట్టిన బడ్జెట్ గురించి అదే విధంగా ద్రవ్య వినిమయ బిల్లు, అప్రాప్రియేషన్ బిల్లు గురించి మాట్లాడే అవకాశం కల్పించినందుకు తమరికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ప్రధానంగా నాలుగైదు విషయాల గురించి మాట్లాడవలసిన అవసరముంది. గత నాలుగైదు రోజుల నుంచి చూస్తున్నాం. ఎన్నో సలహాలు, సూచనలు అన్ని పక్షాల నుంచి రావడం జరిగింది. ఇందులో కొన్ని విషయాల గురించి స్పష్టత రావలసిన అవసరముంది. కాబట్టి దీనిని ఒక డిపార్ట్‌మెంటల్‌గా ఒకే రంగంలో పెట్టే డబ్బుగా చూడకుండా క్యుములేటివ్ గ్రోత్ కోణంలో చూడాలి. నిన్న వ్యవసాయశాఖ మంత్రి గారు కూడా చెప్పడం జరిగింది. వ్యవసాయం, విద్యుత్తు, నీటిపారుదల వంటి రంగాలన్నీ కలుపుకుని, ప్రభుత్వం దాదాపు 29 శాతం బడ్జెట్‌లో నిధులు కేటాయించడం జరిగింది.

గతంలో ఒకసారి మార్చి 8వ తేదీన బడ్జెట్ ప్రవేశపెట్టినప్పుడు సంబంధిత మంత్రిగారు చదివిన అంశాన్ని మరొక్కసారి నేను చదవదలచుకున్నాను. భారతదేశ చరిత్రలో తెలంగాణ ఉద్యమం ఒక నూతన అధ్యాయాన్ని సృష్టించింది. అహింసా మార్గంలో శాంతియుత పంథాలో సాగిన ఉద్యమం ఫలించి తెలంగాణ రాష్ట్రం అవతరించింది. స్వరాష్ట్రస్వప్నాన్ని సాకారం చేసిన ఉద్యమ నాయకుడు, దార్శనిక ముఖ్యమంత్రి శ్రీ కల్వకుంట్ల చంద్రశేఖర రావు గారి సారధ్యంలో తెలంగాణ రాష్ట్రం ప్రగతిశీల రాష్ట్రంగా రూపుదిద్దుకున్నది.

ఇవ్వాళ ప్రధానంగా అన్ని వర్గాల సంక్షేమం మరియు అభివృద్ధి లక్ష్యంగా పూర్తి వాస్తవిక దృక్పథంతో 2020-21వ వార్షిక బడ్జెట్‌ను రూపొందించడం జరిగిందని ఇంతకుముందు మంత్రి గారు చెప్పారు. అంటే, ఒక ప్రధానమైన విషయంగా మనం ఒకసారి బేరీజు వేసుకోవలసిన అవసరముంది. ఈనాడు ఆర్థికమాంద్యం ఏర్పడిందని, ఇతరత్రా సమస్యల గురించి చెప్పడం జరిగింది. ఈ ఆర్థికమాంద్యం కారణంగా రాష్ట్ర ఆర్థికాభివృద్ధి పైన ప్రతికూల ప్రభావం చూపుతుందని వారు చెప్పడం జరిగింది. గత 5 సంవత్సరాలలో రాష్ట్ర రెవెన్యూ వృద్ధి 21.5 శాతం నుంచి 6.3 శాతానికి పడిపోవడం కూడా ఒక వాస్తవికమైనటువంటి విషయం. కేంద్ర పన్నులు కూడా 48 శాతం నుండి 41 శాతానికి తగ్గిపోవడం జరిగింది. ఇదొక ప్రధానమైన అంశంగా చెప్పవచ్చు.

కేంద్రప్రభుత్వం నుంచి మన రాష్ట్రానికి మొత్తంగా రూ.2,500 కోట్ల నిధులు రావలసి ఉన్నది. కాని ఈరోజు చాలా తక్కువగా వస్తున్న సందర్భాన్ని వారు చెప్పడం జరిగింది. జిఎస్‌టి ప్రభావం వల్ల పోయిన 5 సంవత్సరాలలో రెవెన్యూ లాసెస్‌ను పూడ్చుకోవడం జరిగింది. ఆ పేమెంట్ డిలే కావడం వల్ల మన రాష్ట్రానికి రూ.1200 కోట్లు కేంద్రం నుంచి రాలేదు. నీతి ఆయోగ్ చెప్పిన విధంగా మిషన్ కాకతీయ మరియు మిషన్ భగీరథ కార్యక్రమాలకు రూ.24000కోట్లు కేంద్రం నుంచి రావలసివి మన రాష్ట్రానికి రాలేదు. కాళేశ్వరం ప్రాజెక్టుకు జాతీయ హోదా రాకపోవడం, అలాగే వ్యవసాయం, ఆరోగ్యం, విద్య, గ్రామీణ మరియు పట్టణాభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించి కేంద్ర ప్రభుత్వం నుంచి రాష్ట్రానికి గతంలో కంటే తక్కువగా రూ.2,500కోట్లు తగ్గించడం జరిగింది. అంతేకాకుండా రూ.3,731కోట్లు ట్యాక్స్ డెవల్యూషన్ అంతకంటే ముందు సంవత్సరంలో లోటుగా రావడం వలన రాష్ట్రంలో ప్రతికూల పరిస్థితులు ఏర్పడ్డాయని చెప్పవచ్చు. అయినప్పటికీ తెలంగాణ రాష్ట్రం గత ఐదు సంవత్సరాలలో గణనీయంగా రూ.2లక్షల కోట్ల స్థిర పెట్టుబడి వ్యయం మన రాష్ట్రంలో సమకూర్చుకోగలిగిందని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. భారతదేశంలో ఎక్కడా కూడా ఇంత పెద్ద ఎత్తున స్థిర పెట్టుబడి వ్యయం జరుగలేదు.

గతంలో 2004వ సంవత్సరం నుండి 2014వ సంవత్సరం వరకు చూసినట్లయితే, ఆనాడు తెలంగాణలో 10 జిల్లాలు ఉంటే మొత్తం కలిపి రూ.54,000కోట్లు బడ్జెట్‌లో ప్రవేశపెట్టడం జరిగింది. ఈరోజు చూసినట్లయితే, పోయిన సంవత్సరమే రూ.32,000కోట్లు బడ్జెట్‌లో కేటాయిస్తే, ఈ సంవత్సరం రూ.22,000 కోట్లు మాత్రమే బడ్జెట్‌లో కేటాయించుకోవడం జరిగింది. ఈరోజు కేంద్రం నుంచి నిధుల కొరత ఉన్నందున తక్కువగా కేటాయించుకున్నాం. అయినప్పటికీ ఇంత పెద్ద ఎత్తున స్థిర పెట్టుబడి వ్యయం జరిగింది కాబట్టే గణనీయమైన అభివృద్ధిని సాధించగలిగాం. గత సంవత్సరం వ్యవసాయ రంగంలోని పంటల ఉత్పత్తిలో 23.7 శాతం వృద్ధిరేటు సాధించడం జరిగింది.

3.00 మ.

రైతును ముఖచిత్రంలో పెట్టిన కారణంగా గత గణనీయమైన అభివృద్ధి సాంధించుకోవడం జరిగింది. ఇవి గత సంవత్సరం లెక్కలు. అదేవిధంగా పాడి పశువుల రంగంలో 17.3శాతం, చేపల పెంపకంలో 8.11శాతం. సేవా రంగంలో 14శాతం. ఈ విధంగా గత కాలంలో రెండు లక్షల కోట్ల రూపాయల పెట్టుబడి పెట్టాము కాబట్టి గణనీయమైన అభివృద్ధి సాధించుకున్నాము. కానీ ఆర్థిక వృద్ధి తగ్గిన కారణంగా, దేశంలో కూడా తగ్గిపోయిన కారణంగా, జీఎస్టీ, నోట్ల రద్దు రకరకాల కారణంగా

14.30శాతం ఉన్న జీఎస్డీపీ 12.6శాతానికి తగ్గిపోవడం వాస్తవమైన విషయం. జాతీయ స్థాయిలో 11.2 నుంచి 7.5శాతానికి పడిపోయినప్పటికి తట్టుకోగలిగామంటే ఇంత పెద్దగా మూలధన పెట్టుబడులు ఖర్చు చేశాము కావునా, తట్టుకునే అవకాశం మనకు వచ్చింది. రాష్ట్రం తలసరి ఆదాయం 2,28,216 రూపాయలు ఉంటే, భారతదేశ తలసరి ఆదాయం 1,35,000 రూపాయల వరకే ఉంది. దీని సారాంశాన్ని గౌరవ ఆర్థికశాఖ మంత్రిగారు స్పష్టంగా చెప్పడం జరిగింది. ఆర్థిక మాంద్యానికి విరుగుడు, ప్రజల కొనుగోలు శక్తిని పెంచడం. వారు ఇచ్చిన రిపోర్టులో స్పష్టంగా చెప్పడం జరిగింది. అంతేగాకుండా స్థిరాభివృద్ధి కోసం పెట్టుబడి వ్యయానికి నిధులు వినియోగించడం. ఆర్థిక మాంద్యం తగ్గించాలంటే వృద్ధిలో రెండు రకాలు ఉంటాయి. సప్లై, డిమాండ్ రంగం. డిమాండ్ రంగంలో పెద్ద ఎత్తున కొనుగోలు శక్తి పెంచే విధంగా, సప్లై రంగంలో మూలధన పెట్టుబడి పెంచే విధంగా ద్విముఖ వ్యూహాన్ని వారు స్పష్టంగా గౌవర ముఖ్యమంత్రిగారి నాయకత్వంలో ముందుంచడం జరిగింది. కొనుగోలు శక్తి పెంచాలంటే వినియోగదారుల చేతుల్లో డబ్బు చేతుల్లో ఉండాలి. అదే విధంగా దీర్ఘకాలిక అభివృద్ధి కావాలంటే పెట్టుబడులు పెంచాలి కాబట్టి, మూలధన పెట్టుబడిని ఏ విధంగా పెట్టుకుంటు వచ్చామో దానిని ఇంత మాంద్యం ఉన్నప్పటికీ కూడా ముందుకు తీసుకు పోతామనే ధైర్యం గౌరవ ముఖ్యమంత్రిగారు, గౌరవ ఆర్థిక శాఖమంత్రిగారు తీసుకున్నందుకు హృదయపూర్వకంగా వారిని అభినందిస్తున్నాను.

ఈ వ్యూహాన్ని వచ్చే నాలుగు సంవత్సరాల వరకు కొనసాగించాలనే విషయం వారు చెప్పిన రిపోర్టులో పొందుపర్చడం జరిగింది. అందుకే ఈ బడ్జెట్‌కు చాలా ప్రాముఖ్యత ఉందని భావిస్తున్నాను. ఎందుకంటే వాస్తవిక పరిస్థితులు జాతీయంగా, అంతర్జాతీయంగా అనుకూలంగా లేవు. అయినప్పటికీ కూడా మనం కొనుగోలు శక్తిని ముందుకు తీసుకుపోతామనే ఉద్దేశం సఫలీకృతం కావాలని హృదయపూర్వకంగా కోరుకుంటున్నాను. క్యూములేటివ్ గ్రోత్ ఏవిధంగా వస్తుందనే విషయాల గురించి వివరించదలచుకున్నాను. సహజ వనరుల సంరక్షణ దీర్ఘకాలికంగా ఉంటుంది. ఇది ఒక పెట్టుబడి. కొన్ని వందల సంవత్సరాల వరకు ప్రజలకు ఉపయోగపడుతుంది. మిషన్ కాకతీయ కార్యక్రమం కింద 46వేల చెరువులను బాగు చేసుకొవడం వల్లన 11లక్షల ఎకరాల స్థిరీకరణ జరిగింది. అంతేకాకుండా మిషన్ కాకతీయ కార్యక్రమం ద్వారా రిజర్వాయర్లలో నీటిని నిల్వ చేసుకోవడానికి అద్భుతంగా పనికి వస్తున్నవి.

ప్రతి గ్రామంలో జరిగే పల్లె ప్రగతి, పట్టణ ప్రగతి కార్యక్రమానికి పది శాతం డబ్బు హరితహారం కార్యక్రమానికి వెచ్చించాలనే ఇన్‌స్టిట్యూషన్ ఛేంజ్ కూడా మనం చేయాల్సిన అవసరం ఉంది. అదేవిధంగా వ్యవసాయ రంగంలో భూ వనరుల భద్రతకు సంబంధించిన పరిక్షలు, ఎరువులు వేసేటప్పుడు చేసే కార్యక్రమాలు సహజ వనరలను రక్షించే విధంగా ఉంటాయి. రిజర్వాయర్లనుంచి శాతం నీటిని త్రాగు అవసరాలకు ఇస్తున్నాం కాబట్టి, సహజ వనరుల సంరక్షణ కొరకు ఉపయోగపడుతుంది. పల్లె ప్రగతి కార్యక్రమం ఎందుకు విజయవంతం అవ్వడానికి కారణం ఏమంటే? పల్లెల్లో రైతులు, బీడీ కార్మికులు, ప్రజలు, వారికి భద్రత వచ్చింది. 24గంటల విద్యుత్తు ఉంది. ఎకరానికి పది వేల రూపాయలు రైతు బీమా కింద వస్తున్నాయి. పెన్షన్ వస్తుంది. కాబట్టి పల్లె ప్రగతి కార్యక్రమంలో పాల్గొనడానికి ప్రజలు ఉత్సాహంగా ముందుకు వస్తున్నారు. గతంలో ఇలాంటి కార్యక్రమాలు ఎన్ని వచ్చినా కానీ, సఫలీకృతం కాలేదు. దీర్ఘకాలిక అభివృద్ధి పందాలో వెళ్లేటప్పుడు మౌలిక వసతుల కల్పనతోపాటు ఉత్పాదక శక్తిని పెంచేవాటిని కల్పించినట్లైతే వారు ముందుకు వస్తారు. సాగునీరు రంగం కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా కోటి ఎకరాల కొరకు, గ్రోత్ ఇంజన్‌గా బడ్జెట్‌లో పెట్టుకున్నాము. దాని వల్ల వంద కిలోమీటర్ల వరకు నీటిని నిల్వ చేసుకోగిలిగాము. కరీంనగర్, వరంగల్, మహబుబాబాద్, జనగాం, సూర్యాపేట, ఖమ్మం జిల్లాలకు లాభాలు వచ్చాయి. రంగనాయకసాగర్, మల్లన్నసాగర్, కొండపోచమ్మసాగర్ వాటన్నింటికి నీళ్లు వచ్చే

అవకాశం ఉంది. ఇవేకాకుండా పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టును కూడా చాలెంజ్‌గా తీసుకుని చేస్తున్నారు. పాత ప్రాజెక్టులను పూర్తి చేసి ఇరవై లక్షల ఎకరాలకు నీళ్లు ఇచ్చే అవకాశం పూర్తి చేసుకున్నాము. సాగునీటి రంగంలో వచ్చే కాలంలో మంచి ఫలితాలు వచ్చే కాళేశ్వరం ప్రాజెక్టును ముందుకు తీసుకువెళ్లెందుకు బడ్జెట్‌లో కేటాయించడం జరిగింది. రైతు బంధు, రైతు బీమా కోసం 1,141కోట్ల రూపాయలు. రైతు రుణమాఫీ 6,225కోట్ల రూపాయలు బడ్జెట్‌లో కేటాయించడం జరిగింది. గతంలో 16వేల కోట్ల రూపాయల రైతు రుణమాఫీ ప్రభుత్వం చేసింది. రైతు భరోసాతో వ్యవసాయం చేసుకుంటున్నాడు. గణనీయమైన అభివృద్ధిని సాధించుకున్నాము. 23కోట్ల 5లక్షల రూపాయలు గ్రామీణాభివృద్ధికి కేటాయించడం చాలా గొప్ప విషయం. ప్రస్తుతం జరుగుతున్న పల్లె ప్రగతి కార్యక్రమానికి ఊతం ఇచ్చి ముందుకు నడిపే విధంగా నిర్ణయం తీసుకున్నందుకు గౌరవ ముఖ్యమంత్రిగారికి, గౌరవ ఆర్థికశాఖమంత్రిగారికి హృదయ పూర్వకంగా అభినందనలు తెలియజేస్తున్నాను. విద్యుత్తు రంగంలో 10,416వేల కోట్ల రూపాయలు బడ్జెట్‌లో పొందుపరచడం చాలా గొప్ప విషయం. అదే విధంగా వెయ్యికోట్ల రూపాయలు మార్కెట్ ఇంటర్వేన్షన్ పెట్టి రైతు నిధి కింద పెట్టడం జరిగింది. మైక్రో ఇరిగేషన్ కింద మీరు కూడా చాలా ప్రాజెక్టులు ప్రారంభించడం జరిగింది. ఆరు వందల కోట్ల రూపాయలు పెట్టడం జరిగింది. బిందు, తుంపర్ల సేద్యంను ప్రోత్సహించడం కొరకు పెట్టడం జరిగింది. కాళేశ్వరం ప్రాజెక్టు పూర్తి అయ్యేటప్పటికీ నీటి వనరులను కాపాడాలి కాబట్టి, ఈ ప్రాజెక్టు కింద లక్ష ఎకరాలల్లో బిందు సేద్యం చేయాలనే కార్యక్రముంలో ప్రభుత్వం ఉన్నది.

3.10 మ. ఎందుకంటే బిందు సేద్యం ద్వారా ఒకటిఎంసి నీళ్లతో పది వేల ఎకరాలు కాదు, ముప్పై వేల ఎకరాలు సాగు చేయవచ్చు. నీళ్లు లేనపుడు ఒక సమస్య, నీళ్లు వచ్చిన తర్వాత కొత్తగా సమస్యలు వస్తున్నాయి. దోమకాటు సమస్య వస్తోంది. పంట మార్పిడి జరగాలి కాబట్టి దాని కోసం ఈ రంగంలో పైలట్ ప్రాజెక్టుగా ఒక రూ.600 కోట్లతో దీన్ని ముందుకు తీసుకుపోవడం చాలా గొప్ప విషయం.

ఇకపోతే పారిశ్రామిక రంగం గురించి ఒకటి, రెండు విషయాలు చెప్పాలి. గతంలో కూడా దాని గురించి మాట్లాడడం జరిగింది. టిఎస్–ఐపాస్, ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లను ప్రవేశపెట్టి పెట్టుబడులను హైదరాబాదుకు తీసుకురావడమే ఒక ప్రధానమైన లక్ష్యంగా ఇండస్ట్రియల్ ఇన్‌సెంటివ్స్‌కి రూ.1500 కోట్లు పెట్టుకున్నాం. టిఎస్–ప్రైడ్, సిఎంఎస్‌టిఇ, ఎస్‌సి, ఎస్‌టి ఎంటర్‌ప్రెన్యూర్స్‌కి రూ. 335 కోట్లు కేటాయించడం, ఇవన్నీ చాలా గొప్పగా జరుగుతున్నాయి. హైదరాబాదుకి గణనీయమైన స్థానం ఉంది కాబట్టి మంత్రి కెటిఆర్ గారిని విదేశాలు ఆహ్వానించడం, వారితో చర్చించిన పిదప ఇక్కడ పెట్టుబడులు పెట్టి పరిశ్రమలను ఏర్పాటు చేస్తామని విదేశీయులు చాలాసార్లు చెప్పడం జరుగుతోంది. గత ఐదారు సంవత్సరాలలో ఒక మూడు లక్షల మందికి ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉపాధి వచ్చింది. ఇది చాలా గొప్ప విషయం.

పట్టణాభివృద్ధి కూడా అవసరం. దీనికి రూ.14800 కోట్లు కేటాయించారు. చాలా మంచి శుభవార్త ఏంటంటే హైదరాబాదు అర్బన్ అగ్లోమరేషన్‌కి రూ.50 వేల కోట్లు కేటాయించడం, అందులో ఈ సంవత్సరం బడ్జెట్లో రూ.10 వేల కోట్లు పెట్టడం చాలా గొప్ప విషయం, నేను దీన్ని హృదయపూర్వకంగా అభినందిస్తున్నాను.

సంస్కరణలు, సుపరిపాలన అన్నది డబ్బుతో చేయవలసింది కాదు. ఇక్కడ చట్టాలు చేసి వాటిని అమలుపరిచే విధంగా చూడాలి. కొత్తగా జిల్లాలు, రెవెన్యూ డివిజన్లు, , కొత్త పంచాయతీరాజ్ మరియు మున్సిపల్ చట్టాలు చేసుకున్నాం. పారదర్శకతతో బాగా ఉపయోగపడుతుందని ముందుకు పోయే ఉద్దేశ్యంతో కొత్త రెవెన్యూ చట్టాన్ని తీసుకురావాలని అనుకుంటున్నాం. ఒక రైతుకి భూమి మీద భరోసా, హక్కు కల్పించే చట్టాలు ఉన్నపుడు పెట్టుబడి పెట్టి ముందుకు పోయే అవకాశం ఉంటుంది. సహకార రంగంలో అందరూ కలిసి పని

చేయాలంటే చట్టాలు అవసరం. Clearly defined rights and duties అవసరం. ప్రాపర్టీ రైట్స్‌కి, కోఆపరేషన్‌కి దగ్గరి సంబంధం ఉంది.

మన రాష్ట్రంలోని సంక్షేమ రంగం గురించి అందరికీ తెలుసు. భారతదేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా తెలంగాణ రాష్ట్రం సంక్షేమ రంగానికి రూ.40 వేల కోట్లు కేటాయించడం జరుగుతోంది. మొట్టమొదటిసారిగా పేదల ఇళ్ల నిర్మాణానికి గణనీయంగా రూ.11,917 కోట్లు కేటాయించారు. హైదరాబాదులో ఒక లక్ష ఇళ్లు కట్టాలని చెబుతున్నారు. చాలా కాలం నుండి ఉన్న సమస్య ఇది. ఇంత పెద్ద ఎత్తున నిధులు కేటాయించడం చాలా గొప్ప విషయం. రూ.11758 కోట్లు ఆసరా పెన్షన్లకు కేటాయించి, వయోపరిమితిని 60 సంవత్సరాల నుంచి 57 సంవత్సరాలకు తగ్గించడం జరిగింది. బిసి సంక్షేమం క్రింద బర్రెలు, గొర్రెలు, చేపలకు రూ.4356 కోట్లు ఇచ్చుకున్నాం. ఎంబిసిల కు మొదటిసారి రూ. 500కోట్లు పెట్టడం శుభసూచకం. కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ ఇతరత్రా చాలా కార్యక్రమాలున్నాయి. విద్య, వైద్యం, రవాణ రంగాలకు కూడా గణనీయంగా నిధులు కేటాయించడం జరిగింది. రూ.2650 కోట్లు ఫీజు రీయింబర్స్‌మెంటుకు కేటాయించడం జరిగింది. పిల్లల చదువులకు సంబంధించి బకాయిలుంటే వాటిని చెల్లించడానికి ఫీజు రీయింబర్స్‌మెంటుకి పెద్ద పీట వేయడం జరిగింది. హెల్త్ రంగంలో డయాలిసిస్ సెంటర్లు ఐసియు సెంటర్లు, అమ్మ ఒడి, కెసిఆర్ కిట్స్ తదితర వాటికి మరొకసారి పెద్ద ఎత్తున రూ.6వేల కోట్లు కేటాయించిన సందర్భాన్ని చూస్తున్నాం. ఎస్సీ స్పెషల్ డెవలప్‌మెంటు ఫండ్ క్రింద రూ.16534 కోట్లు, ఎస్టీ స్పెషల్ డెవలప్‌మెంటు ఫండ్ క్రింద రూ.9771 కోట్లు, మైనారిటీ సోదర సోదరీమణులకు రూ. 1500 కోట్లు పెట్టారు. వీటిని కుమ్యులేటివ్‌గా చూడాలి. ఎస్సీ సోదర సోదరీమణులకు 268 గురుకులాలు పెట్టుకున్నాం, అలాగే 169 ఎస్టీలకు, మైనారిటీలకు 804 పెట్టాం, అవన్నీ జూనియర్ కాలేజీలు కాబోతున్నాయి. ఈ వినిమయ బిల్లులో డిపార్టుమెంటులే చూడకుండా, కుమ్యులేటివ్‌గా చూసినట్లయితే పూర్తి పిక్చర్ వస్తుంది. లా అండ్ ఆర్డర్‌కి రు.5250 కోట్లు పెట్టుకున్నాం. సిడిఎఫ్ క్రింద రూ. 3 కోట్ల చొప్పున శాసన సభ్యులందరికీ రూ.480 కోట్లు కేటాయించినందుకు గౌరవ ముఖ్యమంత్రి గారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

ప్రధానంగా మన ముందున్న సవాలుః ఒకటి – ఆర్థికమాంద్యానికి విరుగుడుగా ప్రజల కొనుగోలు శక్తి పెంచడం, రెండు– పెట్టుబడి వ్యయానికి నిధులు వినియోగించడం . మంత్రి హరీష్‌రావు గారు కూడా ఇదే చెప్పడం జరిగింది. ప్రజల కొనుగోలు శక్తిని పెంచడానికి మన వైపు నుంచి రైతుబంధు కావచ్చు, ఆసరా పెన్షన్లు కావచ్చు, మొత్తం రూ.40 వేల కోట్లు ఇస్తున్నాం. వారు స్వయంగా సంపాదించుకోవడానికి పెట్టే పెట్టుబడి ఏదైతే ఉందో దాన్ని ముందుకు తీసుకెళ్లాలంటే ఖచ్చితంగా వ్యవసాయ రంగంలో, పారిశ్రామిక రంగంలో, సర్వీసు రంగంలో ఉత్పాదక శక్తి పెరగాలి. ప్రొడక్టివిటీ పెరగవలసిన అవసరం ఉంది. ఒక విమాన ప్రయాణం ముందుకు సాగాలంటే టేకాఫ్ కావాలి. ఆర్థిక రంగంలో టేకాఫ్ స్టేజ్ ఒకటి ఉంటుంది, రూ. 2 లక్షల కోట్ల టేకాఫ్‌ను, అభివృద్ధిని కాపాడి ముందుకు తీసుకుపోవడానికి విజ్ఞానం, ప్రొడక్టివిటీ ఇన్‌క్రీజ్ చేయవలసిన అవసరం ఎంతైనా ఉంది. స్మాల్ అండ్ మీడియం ఎంటర్‌ప్రైజెస్‌కు సంబంధించిన విషయాన్ని గౌరవ మంత్రి కెటిఆర్ గారికి విన్నవించుకుంటున్నాను. కేంద్ర ప్రభుత్వం ఎస్‌ఎంఇఎస్‌ల పరిస్థితిని పూర్తిగా చెడగొట్టే ప్రయత్నాలు చేసింది. డీమానిటైజేషన్, జిఎస్టీ ప్రవేశపెట్టడం, ఫారెన్ డైరెక్ట్ ఇన్వెస్టుమెంట్స్ గతంలో 40 ఉండేవి, ఇప్పుడు 100 శాతం చేయడం జరిగింది. దాంతో తొమ్మిది కోట్ల మంది చిన్న చిన్న వ్యాపారస్తులు పెద్ద ఎత్తున నిరుద్యోగానికి గురవుతున్నారు. స్మాల్ అండ్ మీడియం ఇండస్ట్రీస్‌కి మన తెలంగాణ రాష్ట్రంలో పెద్ద పీట వేయవలసిన అవసరం ఉంది. అక్కడే ఉద్యోగాలు వస్తాయి, వేరే చోట రావు. దాన్ని ముందుకు తీసుకెళ్లాలి. పబ్లిక్ ఇన్వెస్ట్‌మెంట్స్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌లో పెట్టుకున్నాం కాబట్టి ప్రైవేటు ఇన్వెస్టుమెంట్స్ పెద్దగా వస్తాయి. దీన్ని కన్సాలిడేట్ చేసే పరిస్థితిని ముందుకు తీసుకెళ్లవలసిన సవాలు మన ముందు ఉంది.

విద్య, వైద్య రంగాన్ని స్ట్రీమ్‌లైన్ చేయాలి. ఇవి పబ్లిక్ గూడ్స్ కాబట్టి ఆ రంగంలో మనం పెడుతున్న ఖర్చు నిజంగా సత్ఫలితాలు ఇస్తోందా లేదా, ప్రభుత్వ రంగంలో పోవాలా, ప్రైవేటు రంగంలో పోవాలా అనే దానిపై నిశితమైన అవగాహన, ఒక పరీక్ష జరపవలసిన అవసరం ఉంది. పబ్లిక్ గూడ్స్‌ను కాపాడుకున్నట్లయితే ఆ రంగంలో ముందుకు పోయే అవకాశం ఉంది. ఇప్పుడు మనం చేస్తున్నటువంటి అన్ని కార్యక్రమాలలో ప్రధానంగా ఒకవైపు ప్రజలు ఖర్చు పెట్టే స్థితి పెంచుకుంటూ, అక్కడే పెద్ద ఎత్తున ఇన్వెస్టుమెంట్స్ పెరుగుతాయి కాబట్టి వచ్చే కాలంలో ఇప్పుడున్న పరిస్థితులలో పెట్టినటువంటి బడ్జెట్లో, వినిమయ బిల్లులో వాస్తవికతతో ఉన్నాయి. వాస్తవికతతో పెట్టిన ఈ బిల్లును సభ్యులందరూ ఆమోదించవలసిందిగా కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ మల్లు భట్టి విక్రమార్క (మధిర):- అధ్యక్షా, 2020-21 అప్రోప్రియేషన్ బిల్లుపై మాట్లాడడానికి అవకాశం ఇచ్చినందుకు మీకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. రాష్ట్ర బడ్జెట్ ఈ అప్రోప్రియేషన్ బిల్లుతో పాసై రాష్ట్రప్రజలకు మీరు చెప్పే స్కీములు కానీ, లేకపోతే అభివృద్ధి కార్యక్రమాలు కానీ, ఈ రాబడి ద్వారా అనుకున్నది అనుకున్నట్లుగా బాగా జరగాలని నేను మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను. కాకపోతే కొన్ని సందేహాలు మాత్రం ఉన్నాయి. నాకున్న సమాచారం మేరకు కొన్ని సందేహాలు మీద్వారా సభ దృష్టికి, ముఖ్యంగా ఆర్థికశాఖామంత్రి గారి దృష్టికి, సభానాయకుని దృష్టికి తీసుకురాదలచుకున్నాను. ఈ సందేహాలు నివృత్తి కాకపోతే ఈ బడ్జెట్ ద్వారా స్కీముల మీద కానీ ఇతరత్రా అభివృద్ధి కార్యక్రమాల మీద కానీ చాలా పెద్ద ప్రభావం పడే అవకాశం ఉంది.

3.20 మ. ఒకవేళ నేను చెప్పే అంశాలను మీరు తప్పుగా భావిస్తే ఆర్థిక శాఖామాత్యులు గానీ ముఖ్యమంత్రి గారు గానీ కరెక్ట్ చేయొచ్చు, నేను కూడా వాటిల్లో తప్పులుంటే కరెక్ట్‌చేసుకునే ప్రయత్నం చేస్తాను. దీనిద్వారా అంతిమంగా రాష్ట్రప్రజలకు అన్ని విషయాలు తెలియాలనే ఉద్దేశంతోనే నేను మాట్లాడుతున్నాను. ఈ బడ్జెట్ మొత్తం రూ.1 లక్షా, 82 వేలా 914 కోట్లు. దీంట్లో రెవెన్యూ రిసీట్స్ రూ.1 లక్షా, 43వేలా 101 కోట్లు కాగా క్యాపిటల్ రిసీట్స్ 39 వేలా 550 కోట్లు. మొత్తం 1 లక్షా, 82 వేలా 701 కోటి ఈ రాష్ట్రబడ్జెట్. దీంట్లో ప్రధానంగా మనం రెవెన్యూ రిసీట్స్ మీదనే ఎక్కువగా ఆధాపడతాం. ఎందుకంటే రెవెన్యూ ఎక్స్‌పెండీచర్ ద్వారా కంపల్‌సరీ ఎక్స్‌పెండీచర్‌ను పెద్దఎత్తున ఈ రెవెన్యూ రిసీట్స్ ద్వారా రాష్ట్ర ఆదాయంతో ఖర్చు పెడతాం . ఈ రెవెన్యూ రిసీట్స్ ఈ సంవత్సరానికి 1 లక్షా, 43వేలా 151 కోట్లు చూపించారు. రెవెన్యూ రిసీట్స్ 1 లక్షా 38వేలా 669 కోట్ల రూపాయలు చూపించి రెవెన్యూ సర్‌ప్లస్ ఉన్న రాష్ట్రంగా ఈ బడ్జెట్‌ను చూపిస్తున్నారు. అంటే మీరు అనుకున్నట్లుగా ఆదాయం 1 లక్షా 43వేలా 151 కోట్ల రూపాయలు వస్తే ఖర్చు 1 లక్షా, 38వేలా 668 కోట్ల రూపాయలు ఉన్నందున డెఫినిట్‌గా 4వేలా 482 కోట్ల రూపాయలు రెవెన్యూ సర్‌ప్లస్‌గా చూపిస్తున్నారు. నాకు ఇక్కడే చిన్న సందేహమున్నది. ఈ రెవెన్యూ రిసిట్సే కొన్ని సంవత్సరాలుగా చూస్తుంటే అనుకున్నవి అనుకున్నట్లుగా రావడం లేదు. అవి రాకపోవడం వలన రెవెన్యూ రిసీట్స్ తగ్గుతాయి కానీ రెవెన్యూ ఎక్స్‌పెండీచర్ మాత్రం తగ్గదు. ఒకవేళ రెవెన్యూ ఎక్స్‌పెండీచర్ రెవెన్యూ రిసీట్స్ ద్వారా కాకుండా వాళ్ల క్యాపిటల్ రిసీట్స్ ద్వారా మనం ఖర్చు పెట్టాలని ప్రయత్నం చేసినా అది హెల్దీ బడ్జెట్ కాదు. రెవెన్యూ రిసీట్స్ ద్వారా వచ్చే ఆదాయం రెవెన్యూ ఎక్స్‌పెండీచర్‌కు సరిపోకుండా తగ్గితే దేనికో ఒక దానికి మనం అనుకున్న దాంట్లో కోత విధించాలి లేదంటే క్యాపిటల్ ఎక్స్‌పెండీచర్ నుంచి ఖర్చు పెట్టాలి. ఈ రెండూ చేయకపోతే దేనినో ఒక దానిని కోత కోసినప్పుడు దేనిమీద కోత పడుతుందనే ఆందోళన కలుగుతుంది. అంటే ప్రధానంగా మన రాష్ట్రం తీసుకునే అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు కానీ ఎస్టాబ్లిష్‌మెంట్ కానీ ఈ రెండింటిలో ఏది ఇబ్బంది పడినా ప్రమాదమే. ఒకవేళ అదే తగ్గితే ఎవరి మీద పడుతుంది. నేను ఈ అనుమానాన్ని ఎందుకు వ్యక్తపరుస్తున్నానంటే గత కొన్ని సంవత్సరాలుగా మనం రెవెన్యూ రిసీట్స్‌ను కంటిన్యూయస్‌గా చూస్తుంటే పర్సెంటేజ్‌లో చాలా తేడా

కనిపిస్తున్నది. 2020 – 21 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన బుక్కు ప్రకారం చూస్తే రిసీట్స్ 2018–19 యాక్చువల్స్ 1 లక్షా 1వెయ్యి 420 కోట్ల రూపాయలుగా చూపించారు. అదే 2019 – 20 సంవత్సరానికి సంబంధించి 1 లక్షా 13వేల్ల రూపాయల అంచనాలు వేసి రివైజ్డ్‌కు వచ్చేసరికి 1 లక్షా 10వేల కోట్ల రూపాయలకు కుదించారు అంటే కొంచెం తగ్గించారు. ఆదాయం తగ్గిందని రివైజ్డ్ ఎస్టిమేషన్ వేసుకున్నారు. యాక్చువల్స్‌కి వచ్చేసరికి ఎంత వస్తుందో కూడా తెలియదు. ఇంకా కొంచెం తగ్గితే తగ్గొచ్చు లేదంటే వీళ్ల అంచనాల మేరకు వచ్చే రెవెన్యూ ప్రాసెస్‌ను బట్టి వస్తే రావచ్చు. 1 లక్షా 10వేల కోట్ల రూపాయలు ఉన్న రెవెన్యూ రిసీట్స్‌ను ఒకేసారి 2020 – 21 సంవత్సరానికి 1 లక్షా 43వేల కోట్లకు పెంచేశారు. అంటే 1 లక్షా 43వేల కోట్లకు ఇంత పెంచడమంటే దాదాపు చాలా పర్సెంటేజ్ పెరిగింది. పెరిగిన ఇంత అమౌంట్ రాష్ట్రంలో ఇది సాధ్యమేనా? ఎందుకంటే ఈ పర్సంటేజ్ ఒకసారి చూసినట్లైతే 2014 – 15 బడ్జెట్ ఎస్టిమేషన్స్‌ను చూస్తే 80వేలా 90 లక్షల కోట్ల రూపాయలు. యాక్చువల్స్ వచ్చేసరికి 51వెయ్యి 42 కోట్ల రూపాయలు. అంటే బడ్జెట్ ఎస్టిమేషన్స్‌కు వచ్చేసరికి పర్సెంటేజ్‌లో 36 శాతం మైనస్ కనిపిస్తున్నది. అలాగే 2015 – 16 సంవత్సరానికి గాను 94వేలా 134 కోట్ల రూపాయలు ఉంటే యాక్చువల్స్‌కు వచ్చేసరికి 76వేలా 134 కోట్ల రూపాయల ఎస్టిమేషన్స్, యాక్చువల్స్ పర్సెంటేజ్ చూస్తే దాదాపు 19 శాతం తేడా ఉన్నది. 2016 – 17లో అదే రెవెన్యూ రిసీట్స్ 17 శాతం తక్కువగా ఉన్నాయి. 1 లక్షా 925 కోట్ల రూపాయల నుంచి 82వేలా 818 కోట్ల రూపాయలు మాత్రమే యాక్చువల్స్ చూపించారు. అట్లాగే 2017 – 18 సంవత్సరంలో 1 లక్షా 13వేల 82 రూపాయల నుంచి యాక్చువల్స్ 88వేలా 824 కోట్ల రూపాయలు అంటే మైనస్ 21 శాతం తేడా వచ్చింది. 2018 – 19లో 1 లక్షా 30వేలా 975 కోట్ల రూపాయలకు యాక్చువల్స్ 1 లక్షా 1 వెయ్యి 420 కోట రూపాయలు మాత్రమే అంటే మైనస్ 22 శాతం తక్కువగా వచ్చింది. 2019 – 20 సంవత్సరానికి 1 లక్షా 13వేలా 100 కోట్ల రూపాయల బడ్జెట్ అంచనాలు వేసి రివైజ్డ్ ఎస్టిమేట్స్‌లో 1 లక్షా 10వేలా 928 కోట్ల రూపాయలుగా చూపించారు. అంటే ఇది యాక్చువల్స్ కాదు రివైజ్డ్ ఎస్టిమేట్స్. యాక్చువల్స్ ఎంత వస్తాయెసా ఇంకా తెలియదు. అటువంటి దానిని ఒకటేసారి 1 లక్షా 43వేలా 152 కోట్ల రూపాయల ఎస్టిమేట్స్ చూస్తే యావరేజ్ ఈ సంవత్సరాలన్నింటిలో కనీసం 25 శాతం మైనస్ వస్తున్నది. ఇంత మైనస్ వస్తున్నప్పుడు నాకున్న సందేహం ప్రకారం ఒకవేళ ఇదే తేడా వస్తే మనం ఏ రకంగా దీనిని అధిగమిస్తాం. రెవెన్యూ రిసీట్స్‌లో ప్రధానంగా ఈ సంవత్సరం తీసుకుంటే స్టేట్ ట్యాక్స్ రెవెన్యూ, షేర్ ఆఫ్ సెంట్రల్ ట్యాక్సెస్‌ను చూస్తే 2019 – 20కి, 1920 – 21కి పెద్దగా తేడా లేదు. రివైజ్డ్ ఎస్టిమేట్స్ కంటే వెయ్యి కోట్లు అదనంగా కాకపోతే రెండు వేల కోట్ల రూపాయలు కూడా అదనంగా ఆశిద్దాం. స్టేట్ ట్యాక్స్ రెవెన్యూకు వచ్చేసరికి 2019 – 20 వరకు రివైజ్డ్ ఎస్టిమేషన్ రూ.71వేలా 327 కోట్లుగా చూపించారు. 2020 – 21కి వచ్చేసరికి స్టేట్ ట్యాక్స్ రెవెన్యూ రూ.85వేలా 300 కోట్లు చూపిస్తున్నారు. అంటే ఈ పెరుగుదల దాదాపు రూ.13వేలా 973 కోట్లు అంటే సుమారు రూ.14వేల కోట్లు. ఇది సాధ్యమా అని అడుగుతున్నాను. మనకు స్టేట్ ట్యాక్స్ రెవెన్యూలో మన ఎస్టిమేషన్స్‌కు, యాక్చుల్స్‌కు బాగా వ్యత్యాసం కనబడుతున్నది. అంటే ఇక్కడే దాదాపు రూ.10వేల కోట్లు తగ్గుతుందనే అనుమానం ఉన్నది. ఉదాహరణకు రూ.10వేల కోట్లు తగ్గితే రూ.85వేల కోట్లకో లేదంటే రూ.75వేల కోట్లకో పోవచ్చు. స్టేట్ ట్యాక్స్ రెవెన్యూలొ రూ.10వేల కోట్లు తగ్గితే ఇంకా స్టేట్ నాన్ ట్యాక్స్ రెవెన్యూ ఉన్నది. దీంట్లో 2019-20కి యాక్చువల్స్‌లో రూ.15వేలా 775 కోట్లు చూపిస్తూ రివైజ్డ్ ఎస్టిమేషన్ రూ.12వేలా 275 కోట్లు చూపించారు అంటే ఇక్కడ మీరు వేసినటువంటి ఎస్టిమేషన్స్‌కే కొంత తగ్గించి రివైజ్డ్‌కొచ్చేశారు. అంటే మీరు వేసుకున్న దానికి కూడా అందుబాటులో రావడం లేదు. ఈ ప్రభుత్వం వేసుకున్న రూ.15వేలా 775 కోట్లే సాధించలేక కేవలం రూ.12వేలా 275 కోట్లు అంటే రూ.3వేలా 600 కోట్లు తగ్గించుకుంటే ఈ సంవత్సరానికి ఒకటేసారి దానిని రూ.30వేలా 600 కోట్లకు పెంచారు. రూ.15వేలా 775 కోట్లు రాని ఈ పరిస్థితులలో

ఈ సంవత్సరం రూ.20వేల కోట్లు వస్తాయని అంచనా వేయడం చాలా సంతోషం, మేం కూడా అలాగే రావాలని కోరుకుంటున్నాం కానీ ఒకవేళ రూ.30వేల కోట్ల అంచనాలు తగ్గితే ఎలా? ఒకవేళ నిజంగా చేరగలిగితే రూ.17 కోట్లకు చేరుతారని భావిస్తున్నాను. అంటే ఇక్కడ కూడా దాదాపు రూ.15వేల కోట్లు తగ్గుతున్నది.

3.30 మ.

(BELL)

Sir, I am not deviating. కేవలం సభ దృష్టికి తీసుకురావాలనే కాని, నేనేమి ఎవరిని విమర్శించాలని కాదు. నాన్ ట్యాక్స్‌లో రూ.15,000కోట్లు, ట్యాక్స్‌లో రూ.10,000కోట్లు అంటే, రూ.25,000కోట్లు ఇక్కడే తేడా కనిపిస్తుంది. ఒకవేళ రూ.25,000కోట్లు తగ్గేది నిజమైతే, సర్‌ప్లస్‌గా చూపిస్తున్నటువంటి రూ.4,000కోట్లు, అది రెవెన్యూ సర్‌ప్లస్‌గా కనిపించదేమోనని నా అనుమానం. ఎందుకంటే, రెవెన్యూ ఎక్స్‌పెండీచర్‌ని వారు ఎక్కడా తగ్గించుకోలేరు until and unless capital receiptsలో డబ్బులు తీసుకువస్తే తప్ప. ఒకవేళ అదే పరిస్థితి వస్తే, ఈ రూ.25,000కోట్లు మైనస్ చేసుకుంటే నాకు తెలిసి ఇది Revenue Deficit Budgetగా మారుతుంది తప్ప, Revenue Surplus Budgetగా మారదు. ఒకవేళ వారు రూ.4,000కోట్లు ఉంటాయని భావించడం కరెక్ట్ కాదేమోనని నా అనుమానం. ఇప్పుడు నేను చెప్పిన అంచనాలు కొద్దిగా అటూ, ఇటుగా వస్తే Revenue Deficit ఒక రూ.20,000కోట్లకు పోతుంది. ఆర్థిక శాఖ మంత్రి గారు మాట్లాడినప్పుడు దీనిని నివృత్తి చేయాలని కోరుతున్నాను.

అట్లాగే, Revenue Expenditure అనే దానికి మనం ఏ రకంగా కోతలు పెట్టలేము. సాధ్యమైనంతవరకు కమిటెడ్ ఎక్స్‌పెండిచర్. ఈ రకంగా ఇంత మైనస్ ఉంటే Capital Receipts వచ్చేసరికి, దీనిని రూ.39,550కోట్లుగా చూపించడం జరిగింది. ఈ రూ.39,550కోట్లలో రూ.34,000కోట్లు ఓపెన్ మార్కెట్‌లో, ఇతర లోన్స్ రూ.1,000కోట్లు. మొత్తం రూ.35,000కోట్లు అప్పుగా తెస్తున్నారు. Capital Expenditure Rs.22,060Croresగా చూపిస్తున్నారు. మిగిలింది వారికి రూ.17,489కోట్లు. అధ్యక్షా, ఏ రకంగా చూసుకున్నా ఇది Revenue Surplusగా లేదు. ఇది Revenue Deficitగా ఉంది. ఒకవేళ Revenue Deficitగా ఉండేది నిజమైతే ఇది healthy Budget కాదు.

ఇది healthy Budget కాకపోవడం వల్ల, వీటిని రికవరీ చేసుకోవడాని Capital Expenditure పేరు మీద year wise అప్పులు విపరీతంగా తెచ్చుకోవలసి వస్తుంది. ప్రతి సంవత్సరం తెచ్చే అప్పులు ఎంతవరకు పెరిగిపోతాయంటే, ప్రతి సంవత్సరం తెచ్చే అప్పులు, వాటి వడ్డీలు కట్టడానికే అవుతాయి. దాంతో రాష్ట్రం ఒక Viscious Circleలోకి నెట్టివేయబడుతుంది. అంటే, Debt Trap లోకి రాష్ట్రం నెట్టివేయబడుతుంది. ఇప్పటికే, రూ.3,19,000కోట్లు అప్పు తీసుకువచ్చారని చెబుతున్నారు. ఒకవేళ అదే నిజమైతే, ఇంకా భవిష్యత్తులో అప్పులు తీసుకురావద్దని మీద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను. ఇప్పటివరకు వారు పెట్టిన పెట్టుబడులతో, తెచ్చిన అప్పులతో ఈ రాష్ట్రరెవెన్యూ పెంచుకుందాం. రెవెన్యూ పెంచి దానిద్వారా వచ్చే నిధులతో ఇంకా పెట్టుబడి పెట్టి రాష్ట్రం మీద అప్పుల భారం లేకుండా చేయడం వల్ల మనం రాష్ట్రాన్ని ప్రాపర్‌గా ప్లాన్ చేసుకున్నవాళ్లం అవుతాం. ఆ దిశలో ఆలోచన చేయమని నేను మీద్వారా స్పష్టంగా రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్:- ఇప్పటికే 15 నిమిషాలు పూర్తయింది. దయచేసి పూర్తి చేయండి. Please conclude.

శ్రీ మల్లు భట్టి విక్రమార్క:- ప్రభుత్వం బడ్జెట్ ప్రవేశపెడితే, అపోజిషన్ దానిమీద అనలైజ్ చేసి, ఈ సభలో చర్చ జరిగితే అదే కదా బడ్జెట్ సెషన్ అంటే. One side అంటే, దానికి బడ్జెట్ సెషన్ ఎందుకు అధ్యక్షా. బహుశా ముఖ్యమంత్రి గారు కూడా అర్థం చేసుకుంటున్నారు. ఎన్ని గంటలైనా మాట్లాడనీయమని బిఏసి మీటింగులో చెప్పారు. దయచేసి మీరు కొంత సమయం ఇవ్వాల్సిందిగా కోరుతున్నాను.

అధ్యక్షా, రాష్ట్ర హితవు దృష్ట్యా మాట్లాడుతున్నాను. అప్పులు పెరుగుతున్నాయి, అమ్మకాలు పెరుగుతున్నాయి, మద్యం పెరుగుతుంది. మద్యం ద్వారా కాకుండా, మిగతా వాటి ద్వారా రెవెన్యూ పెంచుకోవాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ఎందుకంటే, నేను ఒక మామూలు పల్లెటూరు నుండి వచ్చిన వ్యక్తిగా చెబుతున్నాను. గ్రామాల్లోకి పోతే ప్రతి వ్యక్తి మద్యం బారిన పడి వారి కుటుంబాలు విపరీతంగా నష్టపోతున్న సంఘటనలు చూడడం జరుగుతుంది. బెల్ట్ షాపులు విపరీతంగా పెరిగిపోయాయి. వీటిని కట్టడి చేయమని తెలియజేస్తున్నాను.

శ్రీ వి. శ్రీనివాస్ గౌడ్ (మహబూబ్‌నగర్):- అధ్యక్షా, నిన్న క్లియర్‌గా చెప్పడం జరిగింది. రేట్లు పెంచడం కాదు, rationalization చేశాం. అక్రమ రవాణా అరికట్టాం. దాని మూలానా పెరగడం జరిగింది. అంతకుముందు లోకల్‌గా మ్యానుఫాక్చర్ చేయడం, ట్యాక్స్‌లు కట్టకపోవడం, రకరకాల దందా జరిగేది. అవన్నీ బంద్ అయ్యాయి గనుక రెవెన్యూ పెరిగింది. రెవెన్యూ 9 నుండి 10శాతం లోపలే ఉంది. ఇవన్నీ rationalization/restructuring చేయడం వల్ల పెరిగింది మాత్రమే గానీ ఇదేదో అమ్మకాలు డబుల్ కావడం వల్ల పెరిగిందనేది కాదని చెప్పడం జరిగింది. దయచేసి దానిని దృష్టిలో పెట్టుకోవాలని మీద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. బెల్ట్ షాపులపైన దాదాపు 4,000పైన కేసులు పెట్టడం జరిగింది. వాటన్నింటిని నియంత్రణ చేయడం జరుగుతుంది.

గతంలో మద్యం అక్రమ రవాణ కానివ్వండి, గుడుంబా కానివ్వండి, రకరకాల మద్యం క్లబ్బులు ఉండేటివి అవన్నీ మూసివేయబడ్డాయి. ఇప్పుడు సక్రమంగా జరుగుతుంది. అప్పుడు ఇసుక అమ్మకంపైన సంవత్సరానికి రూ.50కోట్లు వస్తుండేది. కానీ, ఇప్పుడు సంవత్సరానికి రెండు, మూడు వేల కోట్లు వస్తుంది. అదేవిధంగా మా డిపార్ట్‌మెంట్‌లో కూడా revenue leakagesని arrest చేసి పకడ్బందీగా చేసినందుకు పెరిగిన రెవెన్యూ ఇది.

శ్రీ మల్లు భట్టి విక్రమార్క:- అధ్యక్షా, ఎక్సైజ్ మంత్రి గారు చెప్పినట్లు, అమ్మకాలు పెరగకుండా ఉంటే చాలా సంతోషిస్తాను, నాకేమి అభ్యంతరం లేదు. కాకపోతే, బెల్ట్ షాపులు గ్రామాల్లో విపరీతంగా ఉన్నాయి, వాటిని బంద్ చేయించండి. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఉన్నప్పుడు 2014-15లో రూ.24,000కోట్లు ఉంటే, మన రాష్ట్రానికి రూ.10,000కోట్లు, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రానికి రూ.14,000కోట్లు. నిన్న తీసుకున్న సమాచారం ప్రకారం రూ.21,852కోట్ల అమ్మకాలు జరిగాయని తెలిసింది. It is not a good sign, ఇది రాష్ట్రానికి మంచిది కాదు. పల్లెప్రగతి పేరుమీద గ్రామాలన్ని బాగుండాలి, అద్భుతంగా ఉండాలని కోరుకుంటున్నాం. ఆ ప్రగతిలో ఈ ప్రిలిక్కర్స్, బెల్ట్‌షాపులు చాలా ఇబ్బంది కరంగా మారాయి. ఆ పల్లెప్రగతిని కాపాడడం కోసమైనా కనీసం బెల్ట్‌షాపులు బంద్ చేయమని కోరుతున్నాను.

అట్లాగే, విద్యుత్తు బిల్లుల గురించి గౌరవ ముఖ్యమంత్రి గారు మాట్లాడుతూ, విద్యుత్తు రేట్లు పెంచుతామండి, బరాబర్ పెంచుతామండి అది రాష్ట్రానికి అవసరమే అని అన్నారు. నేను కాదని అనడం లేదు. పెంచండి, మీరు పెంచాలని అనుకున్నటువంటి అంశాన్ని ఎన్నికల కంటే ముందు ఒకసారి చెప్పి ఉంటే బాగుండేది. ఎన్నికలు అన్ని అయిపోయిన తరువాత ఇప్పుడు నేను పెంచుతానని అనడం ఇది కరెక్ట్ కాదేమోనని నేను భావిస్తున్నాను.

డిమాండ్స్‌లో కూడా చాలా విషయాలు సభ దృష్టికి తీసుకువచ్చాను. నేను మాట్లాడినప్పుడు గౌరవ ముఖ్యమంత్రి గారు లేరు. ఇప్పుడు వారు ఉన్నారు కాబట్టి, కొన్ని విషయాలు వారి దృష్టికి తీసుకువస్తాను. విద్యకు సంబంధించి చూసుకుంటే, ముఖ్యంగా IIITs గురించి, విశ్వవిద్యాలయాల్లో కావలసిన వసతుల గురించి, Vice Chancellors recruitment గురించి, విశ్వవిద్యాలయాల్లో చదువుకునే విద్యార్థుల గురించి, ఆ స్టాఫ్ రిక్రూట్‌మెంట్ గురించి అలాగే విద్యార్థుల ఉద్యోగాల అవకాశాల గురించి సీరియస్‌గా ఆలోచించాలని మీద్వారా గౌరవ ముఖ్యమంత్రి గారిని

కోరుతున్నాను. విద్యార్థుల ద్వారానే ఈ రాష్ట్ర భవిష్యత్తు ఆధారపడి ఉంటుంది. కాబట్టి, వారిమీద సీరియస్‌గా దృష్టి పెట్టాలని మీద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను.

రాష్ట్రంలో వచ్చే ఆదాయం గానీ, తీసుకువచ్చే అప్పులు గానీ పెద్దఎత్తున ఇరిగేషన్ మీద, మిషన్ భగీరథ మీదనే చాలా పెద్ద ఎత్తున ఖర్చు చేస్తున్నాం. తద్వారా వ్యవసాయ రంగం పరంగా బాగా అభివృద్ధి చెందాలనే ఆలోచనతో ఇరిగేషన్ ప్రాజెక్టులను రీడిజైన్ చేసి, ఆ రీడిజైన్ ద్వారా జరిగినటువంటి అనేక రకాల ఇబ్బందుల గురించి మేము పలు సందర్భాల్లో సభలో ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకువచ్చాం. దీనిలో కొంత transparency లేదు. వారేమో ట్రాన్స్‌పరెన్సీగా ఉంటున్నామని చెబుతున్నారు. వాటికిసంబంధించిన DPR (Detailed Project Reports) ఇవ్వమని అడిగాం.

ఒక్కసారి కాదు, రెండుసార్లు సభలో గౌరవ ముఖ్యమంత్రి గారు చెప్పారు.

MR. SPEAKER:- Bhatti garu, please co-operate......

SRI MALLU BHATTI VIKRAMARKA:- What is this Sir? నేను ఏమన్నాను.

MR. SPEAKER:- Bhatti garu, how long will you speak? Already 25 minutes is over.

శ్రీ మల్లు భట్టి విక్రమార్క:- అధ్యక్షా, ఇది Appropriation Bill. Who is your Opposition Sir? Do you have any Opposition sir? గౌరవ ముఖ్యమంత్రి గారు స్పష్టంగా సభలో చెప్పారు. ఎట్టి పరిస్థితుల్లో మీకే కాదు, సభలో ఉన్న సభ్యులందరికీ ఇస్తామని చెప్పారు. దయచేసి నేను మరొక్కసారి వారికి విజ్ఞప్తి చేస్తున్నాను. ఆ DPRs పంపించమనండి, లేదంటే చాలా రకాలైన అపోహలు వస్తున్నాయి. తెచ్చిన డబ్బులు, పిలిచిన టెండర్స్, జరుగుతున్నటువంటి కాంట్రాక్టులు వీటన్నింటి మీద చాలా అపోహలు ఉన్నాయి. కాబట్టి, అపోహలు లేకుండా ఉండడానికి డిపిఆర్‌లు ఇవ్వాలని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

3.40 మ. మిషన్ భగీరథ అంశానికి వచ్చేముందు, ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ గురించి కూడా ఒక విషయం చెప్పదలచుకున్నాను. ఈ సబ్‌ప్లాన్ గురించి కేటాయించిన డబ్బులు తప్పనిసరిగా ఖర్చుపెడతామని చెబుతున్నారు. డివిజబుల్ మరియు నాన్ డివిజబుల్ మధ్య చాలా వ్యత్యాసాలు కనిపిస్తున్నాయి. ముఖ్యమంత్రిగారు ఎపెక్స్ కమిటీకి ఛైర్మన్ అనుకుంటా. కాబట్టి వారు ఒక మీటింగ్ పెట్టి, రెవ్యూ చేయమని కోరుతున్నాను. ఆ రెవ్యూ ద్వారా ప్రభుత్వం చెప్పిన రూల్స్ ప్రకారం డబ్బు ఖర్చుపెడుతున్నారా, లేదా అనే విషయంలో పూర్తి అవగాహన వస్తుంది. మంత్రిగారిని కూడా కోరాను. ఆ రకంగా చేయాలని మరొకసారి కోరుతున్నాను.

మేము ఏ అంశాలు చెప్పినాగాని, సభ దృష్టికి తీసుకువచ్చినాగాని, అది రాష్ట్ర హితవు కొరకే. రాష్ట్రం బాగుండాలనే చెబుతున్నాము. ఉదాహరణకి పోడు భూముల సమస్య. గోదావరి, కృష్ణా పరివాహక ప్రాంతాల్లో అది చాలా పెద్ద సమస్య. ముఖ్యమంత్రిగారు అనేక సందర్భాల్లో సభలో చెప్పారు నేనే అక్కడికొచ్చి, కుర్చీవేసుకు కూర్చుని, ఆ సమస్యలన్నీ పరిష్కారిస్తానని. ఇంతవరకు ఆ సమస్య పరిష్కారం కావట్లేదు. నిన్న కూడా భద్రాచలం నుండి చాలామంది వచ్చి, పిటిషన్లు ఇచ్చి, వెళ్లారు. 40, 50 సంవత్సరాల నుండి మేము ఆ భూములను సాగుచేసుకుంటున్నాము, మా దగ్గర పొసెషన్ సర్టిఫికెట్లు కూడా ఉన్నాయి, పంటలు పండించుకుంటున్నాము. ఇప్పుడు అటవీ శాఖ వాళ్లు వచ్చి, ట్రెంచ్ కొడుతున్నారు. మమ్మల్ని రక్షించండి, ముఖ్యమంత్రిగారి దృష్టికి, సభ దృష్టికి మా సమస్యను తీసుకువెళ్లండి అని వారు అడుగుతున్నారు. పాపం పేదవాళ్లు అధ్యక్షా వాళ్లు. నలభై, యాభై సంవత్సరాల నుండి వ్యవసాయం చేసుకుంటున్నారు. వాళ్ల గురించి ఆలోచన చేసి, కేంద్ర ప్రభుత్వం చేసినటువంటి ఫారెస్ట్ రైట్స్ యాక్ట్ ద్వారానో లేక మీరు గిరిజనులకు, దళితులకు మూడు ఎకరాల భూమిని ఇస్తామన్నారు. పంచుతామన్నారు. దానిపేరు మీదనో ఏదో రకంగా ఆ భూమిలేని వాళ్లకి భూమి ఇవ్వమని కోరుతున్నాను.

MR. SPEAKER:- Already 25 minutes over. How long Sir? Please conclude.

శ్రీ మల్లు భట్టివిక్రమార్క:- సార్, నన్ను చెప్పనివ్వండి. చర్చ జరిగితే రాష్ట్రానికి మంచిది. లక్షా, ఎనభై రెండువేల కోట్ల బడ్జెట్ సార్, ఇది. రూపాయి, రెండు రూపాయలు కాదు.

రాష్ట్రంలో ముస్లిం మైనారిటీలు ఉన్నారు. గతంలో వారికి రూ.2వేల కోట్లు కేటాయిస్తే, ఇప్పుడు రూ.1500 కోట్లు మాత్రమే కేటాయించారు. మధ్యలో రెండువేల కోట్ల నుంచి పద్నాలుగు వందల కోట్లకు వచ్చింది, ఇప్పుడు పదిహేను వందల కోట్లు కేటాయించారు. మైనారిటీల జీవితాలు కూడా చాలా దుర్భరంగా ఉన్నాయి. వారి గురించి కూడా కొంత ఆలోచన చేసి, బడ్జెట్ పెంచాలిగాని, తగ్గించొద్దని తమరి ద్వారా ముఖ్యమంత్రిగారిని కోరుతున్నాను.

నేను చెప్పే అంశాల్లో ప్రధానమైనది మిషన్ భగీరథ. దీనికి సంబంధించిన కొన్ని పేపర్లు తమరికి, ముఖ్యమంత్రిగారికి పంపిస్తున్నాను.

(కొన్ని పత్రాలను గౌరవ సభాపతికి పంపడం జరిగింది)

నిన్న డిమాండ్స్ గురించి నేను మాట్లాడుతూ, మిషన్ భగీరథ ద్వారా గ్రామాల్లో ఇంటింటికి పైప్‌లైన్లు వేయలేదు, చాలాచోట్ల ఇబ్బంది ఉంది అని చెప్పాను. ఒక గ్రామం పేరు కూడా చెప్పి, ఆ సర్పంచ్ పేరు కూడా చెప్పాను. కాని, దురదృష్టం. మంత్రిగారు చాలా కోపంగా వచ్చి, ఆ కోపంలో ఒక కాగితం ఇలా చూపించి, ఇదిగో ఆ గ్రామ సర్పంచ్ సంతకం పెట్టాడని చెప్పారు. మనం ఇక్కడ చర్చించిన తరువాతనే ఆ వ్యక్తి ఆ గ్రామానికి వెళ్లాడు. నేను పంపిన కాగితాలు చూసి, నేను చెప్పింది రైటా, లేక మంత్రిగారు కోపంగా కాగితం విసిరేసింది రైటా అని ముఖ్యమంత్రిగారినే చెప్పమని నేను కోరుతున్నాను. నేను చెప్పే అంశాలు మీకు క్రింది స్థాయిలో ఉన్న అధికారుల దగ్గరనుండి వస్తుంటాయి. కాని మేము ప్రతిపక్షంలో ఉన్నాము కాబట్టి జనరల్ ప్రజలు మా దగ్గరకు వచ్చి, వాస్తవాలు చెబుతుంటారు. మేము కూడా జనంలో తిరుగుతూ ఉంటాము. ఇలా జరిగిన విషయాలు, మాకు తెలిసిన విషయాలు మేము సభ దృష్టికి తీసుకుని వస్తే, వాటిని పరిష్కారం చేయడానికి ఆలోచించాలి తప్ప, వాటిని పట్టుకుని, అడ్డగోలుగా తిట్టడం, మాట్లాడడం కరెక్టు కాదు. ఈ విషయం గురించి చెబితే, మంత్రిగారు ఏమన్నారు అధ్యక్షా? మా సభ్యుడు ఒకాయన వాస్తవం చెబితే, ఉరికొచ్చి కొడతారని చెప్పారు.

మిస్టర్ స్పీకర్:- భట్టిగారూ, I have given sufficient time. I will not allow Sir. Please conclude.

శ్రీ మల్లు భట్టివిక్రమార్క:- అధ్యక్షా, మేము వాస్తవ విషయాలు చెబితే, మమ్మల్ని సస్పెండ్ చేసి, పంపించారు. ఆ రోజు ముఖ్యమంత్రిగారు కావలసిందంతా మాట్లాడారు. మేము కొన్ని విషయాలు వారి దృష్టికి తీసుకువస్తే, శవాల మీద పేలాలు ఏరుకునేవాడివి అన్నారు. రాజగోపాల్‌రెడ్డిగారినేమో get last అన్నారు. మంత్రిగారేమో ఉరికిచ్చి కొడతారంటున్నారు. ఏంటి అధ్యక్షా, ఒక సభానాయకుడు, రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రతిపక్షాలకు ఇచ్చే విలువ? వారు చాలా హుందాగా ఉండాలి. మేము చెప్పే అంశాలు పరిగణనలోకి తీసుకోవాలి. ఒకవేళ మేము చెప్పేది కరెక్టు కాకపోతే, ఇది కరెక్టు కాదు, ఇట్లా ఉంటుందని చెప్పాలి తప్ప, ఇలా ప్రతిపక్ష సభ్యులను పట్టుకుని మాట్లాడటం అనేది కరెక్టు కాదని నేను భావిస్తున్నాను. మేము చెప్పిన అంశాలు అన్నీ కూడా, కరోనాతో సహా, రాష్ట్ర హితవు కోరి చెప్పాము. కాని మీరు కాంగ్రెసే కరోనా అంటున్నారు. ఏంటండి ఇది అధ్యక్షా? ఇది కరెక్టా? వారినే గుండెమీద చెయ్యేసుకుని చెప్పమనండి, కాంగ్రెసే కరోనా అనేది కరెక్టా అని. ఇది కరెక్టు కాదు కదా. మీరు రికార్డుల నుంచైనా తొలగించండి, లేకపోతే వారితోనైనా మాట్లాడించండి. భవిష్యత్తులో ప్రతిపక్ష సభ్యులు ఏదైనా అంశాన్ని సభ దృష్టికి తీసుకువచ్చినప్పుడు, సభ హుందాగా, చర్చ అర్థవంతంగా ఉండాలి తప్ప, వాళ్లేదో చెప్పారు, తీసేసినట్లు మాట్లాడదాం అంటే కరెక్టు కాదు. ఈ ఆగస్ట్ హౌస్‌కి అది శోభ కూడా తీసుకుని రాదు. దయచేసి దీనిని గుర్తించాలని కోరుతూ, ఈ బడ్జెట్‌లో లేవనెత్తి అంశాలన్నిటిని, సంక్షేమ కార్యక్రమాలన్నిటి గురించి కూడా ఫైనాన్స్

మినిస్టర్‌గారు చెప్పాలని కోరుతూ, ఆ డిపిఆర్‌లు కూడా అందజేయాలని కోరుతూ, ముగిస్తున్నాను.

MR. SPEAKER:- Now, reply by the Hon'ble Chief Minister.

శ్రీ కె. చంద్రశేఖర రావు (గజ్వేల్):- అధ్యక్షా, గౌరవ సభ్యులు మోజం ఖాన్ గారు, చెన్నమనేని రమేష్‌గారు, భట్టివిక్రమార్కగారు ఈ అప్రాప్రియేషన్ బిల్లు గురించి మాట్లాడారు. వారికి ధన్యవాదాలు.

శ్రీ మౌజం ఖాన్‌గారేమో కొన్ని సలహాలు చెప్పారు. కొన్ని విషయాల గురించి అడిగారు. హైదరాబాద్‌కి కేటాయిచిన పదివేల కోట్లలో పాతబస్తీకి రెండువేల కోట్ల రూపాయలు కావాలని అడిగారు. మైనారిటీ స్కిల్ డెవలప్‌మెంట్ కోసం సెట్విన్ వంటి సంస్థల ద్వారా ప్రయత్నించాలని కోరారు. జిల్లాలలో మైనారిటి స్టడీ సర్కిల్స్ కావాలని అడిగారు. అలాగే మైనారిటి రెసిడెన్షియల్ కోచింగ్ సెంటర్స్ కావాలని అడిగారు. పాత బస్తీకి మెట్రో రైలు కూడా కావాలని వారు డిమాండ్ చేశారు. ఇవన్నీ సమంజసంగానే ఉన్నాయి. ప్రభుత్వ పరిశీలనలో ఉన్నాయి. వివిధ సందర్భాలలో సంబంధిత మంత్రులు కావచ్చు, నేను కావచ్చు చెప్పడం జరిగింది. తప్పకుండా వీటిని సానుభూతితో పరిశీలించి, చర్యలు తీసుకుంటాము.

శ్రీ చెన్నమనేని రమేష్‌గారు కూడా కొన్ని సూచనలు చెప్పారు. వాటిని కూడా తప్పకుండా పాటించే ప్రయత్నం చేస్తాము.

అధ్యక్షా, ఈ చర్చలు, వాదాలు ఉంటాయి. కాంగ్రెస్ పార్టీ పాపం వాళ్లు చెప్పేది వాళ్లు చెబుతుంటారు. వారికొక పంథా ఉంది. ఆ పంథాలోనే వాళ్లు మాట్లాడతారు. తప్పని అనటం లేదు. కాని సబబుగా మాట్లాడితే, సబబైన సమాధానాలు వస్తాయి. పద్ధతిగా మాట్లాడితే, పద్ధతైన సమాధానాలు వస్తాయి. పద్ధతి తప్పి మాట్లాడితే, డెఫినెట్‌గా మౌనంగా ఉండలేం కదా? వారిది రాజకీయ పార్టీయే, మాది కూడా రాజకీయ పార్టీయే. కాబట్టి రాజకీయ సమాధానాలే వస్తాయి. మీరు ఇతరులను కించపరిచే విధంగా మాట్లాడి, వేరేవాళ్లు మాట్లాడినప్పుడు మమ్మల్ని కించపరిచారని అనుకోవడం తప్పు. మీరు సబబుగా, హుందాగా మాట్లాడితే, డెఫినెట్‌గా మేము కూడా హుందాగా మాట్లాడతాము. కాబట్టి అనుసరంగా ఒకళ్లమీద నెట్టేసి, మేమేదో పవిత్రంగా ఉన్నాము, మేము గొప్పగా ఉన్నాము అనుకోకూడదు. ఫ్యాక్ట్స్ కూడా చెప్పవలసిన అవసరం ఉంటుంది. మిషన్ భగీరథ క్రింద దాదాపు 24 వేల హ్యాబిటేషన్స్‌కి నీళ్లు ఇచ్చాము. దానిలో పిన్‌ప్రిక్స్ లాగా, ఎక్కడో ఒక విలేజి లేదా నియోజకవర్గం మిస్సయితే, మొత్తం భగీరథనే బోగస్సు అని మాట్లాడితే ఎలా? హుందాతనంగా ఉంటుందా? ఇది పెద్దరికమా, గౌరవమా? సభకు శోభనా ఇది? చెప్పాలి మరి ఇది కూడా. భట్టిగారు మాట్లాడింది కూడా ప్రజలు విన్నారు. ఇప్పుడు నేను మాట్లాడేది కూడా ప్రజలు లైవ్‌లో వింటున్నారు.

3.50 ను. అధ్యక్షా, భట్టి విక్రమార్క గారు మాట్లాడింది, నేను మాట్లాడింది కూడా ప్రజలు లైవ్‌లో వింటున్నారు. గత సంవత్సరం డిసెంబర్‌లో జరిగిన జనరల్ ఎలక్షన్ల ముందు కూడా వారు ఇంతకన్నా ఎక్కువగానే వాదించారు. మేము కూడా ఇదే వేదికగా వాదించాము. కానీ, ప్రజల నుండి తీర్పు మా ప్రభుత్వానికే వచ్చింది. వచ్చిన తీర్పు అక్కడితో ఆగకుండా పరంపరగా నిన్నటివరకూ వస్తూనే ఉంది. మీరు పంథా మార్చుకోవాలి. తప్పు మేము కాదు. మంచిని మంచి అనే సంస్కారం లేకుండా మీరు మాట్లాడుతున్నారు. అది మాకు ఇబ్బంది కలిగిస్తోంది. అది మీకు కూడా ఇబ్బంది కలిగిస్తాది. ఇప్పటికైనా ఆ ధోరణి మానుకుంటే మంచిదని నేను మనవి చేస్తున్నాను.

రెండవ విషయంమేమంటే, కాంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ ఆఫ్ ఇండియా వారు ఇచ్చిన లెక్కలనే మేము శాసనసభలో సమర్పించాము. ఇవన్నీ మా లెక్కలు కావు. ఈ విషయాన్ని నేను మొన్న కూడా చెప్పాను. ఇప్పుడు కూడా చెప్తున్నాను. These accounts have been already submitted to the august House. శాసనసభలోనే ఉన్నాయి. ఎవరైనా పరిశీలన చూసుకోవచ్చు. తెలంగాణ వస్తే, తెలంగాణ మొత్తం అంధకారం అయిపోతుంది, ఎటు

కాకుండా పోతారు, మీకు పరిపాలన చేత కాదు అని ఆనాటి సమైఖ్య వాదులు అనేక శాపాలు పెట్టారు. కానీ, వారి అంచనాలను తలకిందులు చేస్తూ, అనేక రంగాల్లో తెలంగాణ రాష్ట్రం దూసుకుని పోతున్నది. దూసుకుపోతున్న విషయాన్ని కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ ఆఫ్ ఇండియా అనేక సందర్భాల్లో చెప్పారు. అనేక సందర్భాల్లో కేంద్ర మంత్రులు పార్లమెంటులో మరియు పార్లమెంటు వెలుపల, మన రాష్ట్రాన్ని సందర్శించినప్పుడు అనేక రకాలుగా కితాబులు ఇచ్చారు. చివరికి మన రాష్ట్రంలో అమలు చేస్తున్న రైతుబంధు పథకాన్ని యు.ఎన్.ఓ వారు కూడా పొగిడిన సందర్భాలు ఉన్నాయి. బెస్ట్ ప్రాక్టీస్ సెక్టార్స్ ఇన్ ద వరల్డ్ అని కొన్ని బెంచ్ మార్క్స్ పెట్టి యుఎన్ఓ కూడా పొగిడిన సందర్భాలు ఉన్నాయి. భట్టి విక్రమార్కగారి నోటి నుండి ఒక్క పొగడ్తకు కూడా మేము నోచుకోలేదా అని నేను గతంలో కూడా అన్నాను. ఆ పంచాయతీ అంతా ఇక్కడే ఉంది. భట్టి విక్రమార్కగారూ, నాకు ఉన్న అనుభవం ప్రకారం మెడ మీద తలకాయ ఉన్న ఏ ప్రభుత్వం కూడా మొత్తంగా చెడ్డ పనులు చేయదు. ఏ ప్రభుత్వమైనా చాలా మంచి పనులు చేస్తుంది. ప్రభుత్వం చేస్తున్న వాటిని మంచి పనులు అంటూ, కొన్నింటిని చెడ్డ పనులు అంటే మీకు హుందాగా ఉంటుంది. ఒక్క ఊరిని చూపించి మిషన్ భగీరథ పథకం బోగస్ అని అంటున్నారు. ఆ విధంగా అన్నప్పుడు తప్పకుండా దానికి తగు రీతిలోనే సమాధానాలు వస్తాయి. మీరేమో రాజకీయ పార్టీ, మేమేమో సన్నాసుల మఠమా? ఆ విధంగా కాదు కదా? మేము చెప్పిందీ, మీరు చెప్పిందీ ప్రజల్లోకి వెళుతోంది. వాస్తవాలు ప్రజలకు తెలియాలని చెప్పడం తప్ప వేరే ఉద్దేశం మాది కాదు. ఎవరు ఏమన్నా ఒకటి మాత్రం వాస్తవం. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన నాడు అన్నిటికీ స్థూలంగా రాష్ట్రం యొక్క జి.ఎస్.డి.పి., దేశం యొక్క జి.డి.పి. రూ.4 లక్షల కోట్ల లోపు ఉండేది. ఈరోజు రూ.9,69,604 కోట్లు ఉంది. దీనిని పెరుగుదల అని అంటారా? తరుగుదల అని అంటారా, రాష్ట్రం పురోగమించినట్టా, ఏం జరిగినట్లో గౌరవ సభ్యులు భట్టి విక్రమార్క గారు, ప్రతిపక్షంలో ఉన్న సభ్యులు, ప్రజలు ఆలోచించాలి. అనేక రంగాల్లో అభివృద్ధి ప్రస్ఫుటంగా కనిపిస్తోంది. ఆ తేడా కనిపిస్తోంది. ఇంతకు ముందు కాంట్రాక్టర్ల మీద చాలా అపోహలు ఉన్నాయని వారు అన్నారు. డిపిఆర్‌లు కావాలని అన్నారు. మీకు ఏ డిపిఆర్‌లు కావాలండీ? పాయింటెడ్‌గా పలానా డిపిఆర్ అడిగితే ఇస్తాము. మీరు అడిగే మొత్తం డిపిఆర్‌లు కావాలంటే పది లారీలు కావాలి. టెండర్లు బాజాప్తా ఓపెన్ అవడంలేదా, దానిలో అపోహలు ఏముంటాయండి, అందులో రహస్యం ఏముందండీ?

వేసిన పంట పండుతుందా లేక పోతుందా అని ఆగం ఆగం అయిపోయే దౌర్భాగ్య దుస్థితి నుండి తెలంగాణ రైతాంగం బయట పడి దర్జాగా కాలు మీద కాలు వేసుకుని పంటలు పండించే సమయం వచ్చిందా లేదా? దానిని గ్రోత్ అంటారా లేక ఇంకేమంటారు. మీ అపోహలు ఏమైనా ఉండవచ్చు. 70 సంవత్సరాల స్వతంత్ర భారతదేశ చరిత్రలో, ఎస్సారెస్పీ ప్రాజెక్టు చరిత్రలో ఎల్ఎమ్‌డికి దిగువన దాదాపు 3నెలల 15 రోజులు పైచిలుకు 125రోజులు సజీవంగా కాకతీయ కాలువ ప్రజలకు కనపడుతోంది. కానీ, కాంగ్రెస్ పార్టీకి కనపడడంలేదని అంటే మేమేమి చేయాలి? ఈ విధంగా పారడం మీ చరిత్రలో ఎప్పుడైనా చూశామా? కాంగ్రెస్ మరియు టిడిపి పార్టీ పరిపాలనలో ఎందుకు చూడలేదండీ? ఆనాటి జగిత్యాల ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి గారు, హుజూరాబాదు ఎమ్మెల్యే దామోదరరెడ్డి గారు కాలువలు తెగ్గొట్టడం, గండి కొట్టడం వంటివన్నీ మనం గతంలో చూశాము. ఈరోజు గండి పెట్టమన్నా ఎవరూ పెట్టడంలేదు. భూపాలపల్లి, నర్సంపేట మీదుగా డిబిఎమ్ 38 లో 80కిలోమీటర్ల మేర నీరు పారుతుంది. అదే డిబిఎమ్ 38 లో గతంలో తుమ్మలు మొలిచాయి. ఉద్యమ సమయంలో అక్కడి కాలువ కట్ట మీద మేము నడిచాము. కానీ, ఈరోజు అద్భుతంగా నీళ్లు పారుతున్నాయి. అద్భుతంగా విద్యుత్తు సరసరా జరుగుతోంది. ఇది గ్రోత్ కాదా? ఎక్కడో పాతాళ లోకంలో ఉన్న తెలంగాణ ఈరోజు పర్ క్యాపిటల్ యూజ్‌లో నెంబర్ వన్‌గా ఉంది. Is it not a fact? ఇది అబద్ధమా, నిజం

కాదా? ఈ విషయాన్ని మేము చెప్పలేదు. ఈ మాట సెంట్రల్ ఎలక్ట్రిసిటీ అథారిటీ చెప్పింది. ఇంగ్లీషు, తెలుగు, హిందీ అన్ని పేపర్లలో వచ్చింది. ఇది కూడా అసత్యమేనా, మేము ఇవన్నీ చెప్పవద్దా, ఈ విషయాలను మేము చెప్తే, మీకేమైనా ఇబ్బందా?

ఆనాడు పేదవాళ్ల పరిస్థితి చాలా వల్నరబుల్ పొజిషన్‌లో ఉండేది. గతంలో టిడిపి, కాంగ్రెస్ హయాంలో చాలా ఘోరాతి ఘోరమైన పరిస్థితి ఉండేది. మీరు ముష్టి రూ.200లు ఇచ్చి వదిలించుకున్నారు. ఈ విషయాన్ని నేను నిజాయితీగా చెప్తున్నాను. 2014 సంవత్సరంలో టిఆర్ఎస్ పార్టీ ఆఫీసులో కడియం శ్రీహరి గారు (ఇప్పుడు వారు కౌన్సిల్‌లో ఉన్నారు), తమరు (సభాపతి నుద్దేశించి) కూడా అందులో పాత్ర వహించారు. మ్యానిఫెస్టో కమిటీ ఛైర్మన్‌గా వేస్తే, అసలు పెన్షన్ ఎందుకు ఇవ్వాలని నేను అడిగాను. మేము పని చేసిన పద్ధతి ఏమిటో మేము కూడా ప్రజలకు చెప్పుకోవాలి కదా! అసలు పెన్షన్లు ఎందుకు ఇస్తామనే విషయంలో సామాజికమైన ఆలోచన ఏమైనా ఉందా లేక ఓట్లు గుంజుకోవడానికా, ఓట్ల కోసం ఇచ్చే తాయిలమా, ఇది ఏమిటని అడిగాను. మాజీ ప్లానింగ్ కమిషన్ సెక్రటరీగా పని చేసిన రిటైర్డ్ ఐఏఎస్ అధికారి శ్రీ ఎ.కె.గోయల్ గారు కూడా మా పార్టీలో మెంబర్‌గా ఉండేవారు. వారు కూడా ఆ చర్చలో ఉన్నారు. ఆ చర్చ సందర్భంగా ఎందుకు సార్ మీ ఈ విధంగా అంటున్నారని అన్నారు. కానీ, పెన్షన్ ఇచ్చేటప్పుడు పేదలకు ఉపయోగపడే విధంగా ఉండాలని చెప్పి, నలభై, యాభై రూపాయలు ఇచ్చి, మోచేతికి బెల్లం పెట్టినట్టు ఓట్ల తమాషాలాగా కాకుండా, ఒక పర్పస్ ఉండే విధంగా ఉండాలి. పప్పో, పులుసో వేసుకుని రెండు పూటలా ఇంత బువ్వ తినే విధంగా ఉండాలని నేను చెప్తే, ఆయన చింతపండుకు ఇంత, ఉల్లిగడ్డకు ఇంత, పప్పుకు ఇంత అని లెక్కలు చెప్పి, రూ.670 ఇస్తే సరిపోతుందని అన్నారు. ముసలి వాళ్లకు, ఆడవాళ్లకైనా వెయ్యి రూపాయల పెన్షన్ ఇస్తే, వారు మందులు కొనుక్కోడానికైనా పనికివస్తాయని నేను చెప్పాను. వారికి పెన్షన్ ఇవ్వడానికి రాష్ట్రప్రభుత్వం వద్ద డబ్బులు లేవా అని చెప్పి అందరూ వ్యతిరేకిస్తున్నా సరే, నేను పట్టు పట్టి, వెయ్యి రూపాయల పెన్షన్ ఇస్తున్నాము. వెయ్యి రూపాయలు చేసి ఊరుకోలేదు. విజయవంతంగా ఐదేళ్లు ఇచ్చాము. అది మనకు సంపూర్ణ తృప్తి కలుగలేదు. సమాజం ఏమనుకుంటుందనే విషయంలో ఇంటర్నల్‌గా మేము సర్వే చేసిన రిపోర్టుల ప్రకారం రూ.1500లు ఇస్తే సరిపోతుందని చాలా మంది చెప్పారు. ఇంకొంచెం ఎక్కువ డబ్బులు ఇస్తే బాగుంటుదనే మాట ఎక్కువ శాతం వచ్చింది. 30శాతం మంది ప్రజలు సంతృప్తి వ్యక్తం చేశారు. పేదలకు ఇచ్చే పెన్షన్ కదా ఎంత మొత్తం పెరుగుతుందని ఆర్థిక కార్యదర్శిని అడిగి, ఎంత మొత్తం పెరిగినా పేద ప్రజలైనా సంతృప్తిగా కడుపు నిండవ్వమని చెప్పాను. మరొకరి చేతుల్లో కాకుండా వారి బతుకు బతికే విధంగా రూ.2016లు పెన్షన్ ఇవ్వడం జరుగుతుంది. ఇది కూడా వాస్తవం కాదా? ఈ విషయం కూడా మేము చెప్పుకోవద్దా, ఇది కూడా తప్పేనా, వంద శాతం డబ్బులు పెంచి పెన్షన్‌గా ఇస్తున్నాము. This is our credit. This is our social concern.

4.00 సా. పేదవారు, అభాగ్యులు, నిర్భాగ్యులైన బీడీ కార్మికులకు సంబంధించి ఏ రాష్ట్రంలోనైనా పెన్షన్ ఇస్తున్నారా? దేశంలోని 16 రాష్ట్రాలలో బీడీ కార్మికులు ఉన్నారు. రాజస్తాన్‌లో కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నది అక్కడ ఇస్తున్నారా? ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గారి రాష్ట్రంలో బీడీ కార్మికులు ఉన్నారు, అక్కడ వారికి పెన్షన్ ఇస్తున్నారా అంటే ఇవ్వరు. ఈ పద్ధతిలో సాంఘిక సంక్షేమం విషయంలో వికలాంగులకు ఇచ్చే పెన్షన్ కావచ్చు, సోషల్ వెల్ఫేర్ పెన్షన్స్ కావచ్చు, గత పాలకులు మనిషికి నాలుగు కిలోల బియ్యం ఇస్తే, మేము ఆరు కిలోల బియ్యాన్ని ఇవ్వడం కావచ్చు, మీరు బియ్యాన్ని ఇచ్చుటకు మెంబర్స్ సీలింగ్ పెట్టారు, మేము పెట్టలేదు, ఇవన్నీ వాస్తవాలు కావా? కాంగ్రెస్ పార్టీ నాయకులు సార్వత్రిక ఎన్నికలకు మూడు నెలల ముందు మేలుకొని "బంగారు తల్లి" స్కీమ్‌ను ప్రవేశపెట్టారు. మేము అధికారంలోకి వచ్చిన వెంటనే కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకం కింద లక్షా పదహారు వేల రూపాయలు ఇస్తున్నాము. కళ్యాణలక్ష్మి పథకం మా ఎన్నికల వాగ్దానం కాదు. మా ఇంటి ముందుకు వచ్చి మమ్మల్ని ఎవరూ కొట్టలేదు, ధర్నాలు, డిమాండ్ చేయలేదు. మొట్టమొదట రూ.51,000లతో

పథకాన్ని ప్రారంభించాము. ప్రస్తుతం లక్షా పదహారు వేల రూపాయలకు తీసుకునిపోయాము. ఇవి సత్యాలు కావా? ఇవన్నీ అసత్యాలా? ఇందాక ప్రతిపక్ష సభ్యులు ఏవేవో లెక్కలు చెప్పారు. ఇవన్నీ నిజాలా కావా అని అడుగుతున్నాను. ఆర్థికంగా రాష్ట్రం బాగలేకపోతే మేము ఈ పెన్షన్లు, ఇతర రకాల స్కీమ్స్ ఏ విధంగా ఇవ్వగలుగుతున్నాము. రాష్ట్రంలో సుమారు వెయ్యి రెసిడెన్షియల్ పాఠశాలలను ఏ విధంగా నడుపగలుగుతున్నాము? గతంలో ఉన్న పది లక్షల రూపాయల అంబేద్కర్ ఓవర్సీస్ స్కాలర్‌షిప్‌లను, ఇరవై లక్షల రూపాయలకు ఏ విధంగా పెంచగలిగాము? ఇవన్నీ ఇంప్లిమెంట్ అవుతున్నాయి కదా. ఇవన్నీ కానట్లు, జరగనట్లు మాట్లాడుతున్నారు. మేము అనేక పనులు చేశాము.

గతంలో విజయా డెయిరీ పరిస్థితి ఏ విధంగా ఉండేదో మనందరికీ తెలియదా? తెలుగుదేశం పార్టీ హయాంలో, కాంగ్రెస్ పార్టీ హాయాంలో విజయా డెయిరీని సర్వనాశనం చేశారు. విజయా డెయిరీ నెయ్యికి చాలా డిమాండ్ ఉండేది. ఉత్తర భారతదేశంలోని ముంబాయిలో కూడా అద్భుతమైన డిమాండ్ ఉంటే దానిని శంకరగిరి మాన్యాలు పట్టించారు. పట్టించిన పాపాత్ములు ఎవరనేది లోకమంతా తెలుసు. ఎందుకు పట్టించుకున్నారో కూడా తెలుసు. కాంగ్రెస్ జమానాలో కానీ, టిడిపి జమానాలో కానీ పాల ఉత్పత్తిదారులకు ఒక్కపైసా కూడా ప్రోత్సాహకం ఇవ్వలేదు. మా ప్రభుత్వం వచ్చిన తర్వాత లీటర్ పాలకు నాలుగు రూపాయల ప్రోత్సాహకం ఇచ్చి అద్భుతమైన ప్రగతిలోకి తీసుకుని వెళ్లాము. గతంలో విజయా డెయిరీ ముప్పై కోట్ల రూపాయల నష్టంతో అప్పులలో ఉండేది. మా ప్రభుత్వం వచ్చిన తర్వాత పాడి రైతులకు నాలుగు రూపాయల ప్రోత్సాహకం ఇవ్వడం జరిగింది. మన దగ్గర రైతులు లేక కాదు, పాడి పశువులు పెంచే సంస్కారం లేక కాదు కర్ణాటక నుంచి గుజరాత్ నుంచి పాలను దిగుమతి చేసుకునే పరిస్థితిని మా ప్రభుత్వం మార్చి వేయగలిగింది. Today, we have reversed it. ఆదిలాబాద్‌లోని లోక భూమారెడ్డిగారు అనే మంచి రైతును తీసుకుని వచ్చి విజయా డెయిరీ ఛైర్మన్‌గా నియమిస్తే బ్రహ్మాండంగా పని చేశారు. ముప్పై కోట్ల రూపాయల అప్పులతో ఉంటే అందులో దాదాపు ఇరవై అయిదు కోట్ల రూపాయలు క్లియర్ చేయడం జరిగింది. ఇప్పుడు విజయా డెయిరీ సర్‌ప్లస్‌లోకి వచ్చి దాదాపు పదహారు కోట్ల రూపాయలు బ్యాంకులో డిపాజిట్లు పెట్టింది. గతంలో స్మశానంలాగ తయారైన విజయా డెయిరీ ఈ రోజు కళకళలాడుతున్నది. ప్రతిరోజు లక్షల లీటర్ల పాలను సేకరిస్తున్నది. గౌరవ సభాపతి గారి జిల్లా అయిన కామారెడ్డి కేంద్రంలో షార్ట్ పీరియడ్‌లోనే భారీ మిల్క్ ప్రాసెసింగ్ యూనిట్‌ను పెట్టబోతున్నారు. ఈరోజే అనౌన్స్‌మెంట్ కూడా వచ్చింది. ఇవన్నీ నిజాలు కావా? ఇవన్నీ ఇవ్వడం లేదు అంటున్నారు అలా అయితే పాల రైతులు మాకు శిక్ష విధించరా? మీరు చేయలేని పనిని మేము చేశాము. దీన్ని మేము అంగీకరించము అంటే ఎలా అవుతుంది. ఇవన్నీ చిన్న చిన్న సమస్యల మాదిరిగా అనిపిస్తాయి కానీ ఇవన్నీ చాలా పెద్ద సమస్యలు. 2004 వ సంవత్సరం నుంచి 2014వ సంవత్సరం వరకు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉండేది. ఈ విషయం చాలా సార్లు చెప్పాను మళ్లీ చెబుతాను. ఇంతకు ముందు శ్రీనివాస్‌గౌడ్‌గారు చెప్పినట్లుగా తెలంగాణ రాష్ట్రంలో ఇసుక మీద పది సంవత్సరాలలో సంపాదించిన ఆదాయం నలభై కోట్ల రూపాయలు అయితే మేము కేవలం అయిదు సంవత్సరాలలో రెండు వేలా మూడు వందల ఎనభై నాలుగు కోట్ల రూపాయల ఆదాయాన్ని సంపాదించాము. భట్టి విక్రమార్క గారికి ఇంకా చెబుతాను. ఈ సంవత్సరం కనీసం సుమారు ఆరు వేల కోట్ల రూపాయల నుంచి ఏడు వేల కోట్ల రూపాయలు ఇసుక ద్వారా సంపాదించాలని కంకణం కట్టుకున్నాము. మా ప్లాన్లు మాకు ఉన్నాయి, భగవంతుని దయ, ప్రజల సహకారంతో తప్పకుండా చేయడానికి సీరియస్‌గా ప్రయత్నం చేస్తాము. మైన్స్ మీద కూడా ఆదాయం తక్కువగా ఉన్నది. ఈ మధ్య రెవ్యూ చేశాము, గతంలో పెట్టిన పాలసీలు సరిగా లేవు. అక్కడ కూడా ఆదాయం పెంచాలనే ఆలోచన చేస్తున్నాము.

గత ప్రభుత్వాలు తెలంగాణ ఏర్పడిన నాటికి ఇన్‌పుట్ సబ్సిడీని కూడా బకాయిపెట్టి వెళ్లారు. రూ.480కోట్లు నేనే

మంజూరు చేశాను. ఈ విషయం లోకమందరికీ తెలుసు. ఇన్‌పుట్ సబ్సిడీ బకాయి ఉంటే టిఆర్ఎస్ ప్రభుత్వం వచ్చేనాటికి I have sanctioned. తమరే వ్యవసాయశాఖా మంత్రిగా నాతో మీరు ఫైట్ చేసి చేయించుకున్న విషయం తమరికి తెలుసు. మరో పాలసీకి సంబంధించిన మాట కూడా చెప్పాల్సిన అవసరం ఉన్నది. కేంద్ర ప్రభుత్వంలో అధికారంలో కాంగ్రెస్ ఉన్నా, బిజేపీ ఉన్నా దొందు దొందే, ఎటువంటి తేడా లేదు. కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్ననాడు అంతే, ప్రస్తుతం బిజేపీ ప్రభుత్వం ఉన్నా కూడా అంతే. దేశాన్ని ఒక డ్రామా కంపెనీ లాగ తయారు చేశారు. Yes, I am alleging. కేంద్రమంత్రి ఒకాయన ఏమన్నాడంటే మేము కందులు కొనుగోలు చేసి తెలివి తక్కువ పని చేశామంట అయనేమో గొప్ప పని చేశాడంట. దేశంలో జరిగే పెద్ద డ్రామా. మినిమమ్ సపోర్ట్ ప్రైజ్‌ని కేంద్రం నిర్ణయిస్తుంది. తన గుత్తపత్తాధికారం పెట్టుకున్నది. ఇది ఫ్రీ చేసినా ఏ రాష్ట్రానికి ఆ రాష్ట్రం పెట్టుకుంటే అది కాంపిటీషన్ కథ వేరే ఉంటుంది. క్వాలిటీ, ప్రొడక్టివిటీ పెరుగుతుండేది. కేంద్రం తన గుత్తపత్తాధికారం పెట్టుకున్నది. అప్పుడొకసారి, అప్పుడొకసారి చిలుక పలుకులు లాగ ఎమ్ఎస్‌పి ఇంత ఫలానా దానికి ఇంత పెంచుతున్నామని చెప్పి చేతులు ముడుచుకుని ఇంట్లో పడుకుంటారు. ఎమ్ఎస్‌పి అంటే ఏమిటి? ఎంత ఉత్పత్తికి అంత ధరను రైతులకు ఇప్పించాలి కదా. ఇప్పించరు. తమరికి తెలుసు. ఢిల్లీకి వెళ్లి మనం కేంద్రంలో పైరవీలు చేయించాలి, తిరగాలి, వాళ్లగడ్డం పట్టుకోవాలి. ఒకసారి కేంద్రం ప్రకటించిన తర్వాత ఆ బాధ్యత తీసుకోవాలి కదా? తీసుకోరు. ఇటీవల వ్యవసాయశాఖామంత్రి నిరంజన్‌రెడ్డి గారు ఏమన్నారంటే సార్ కందులు వాళ్లు ఇంత ధరకే కొంటామంటున్నారు కానీ, పంట అంతకంటే ఎక్కువగా వచ్చింది. ఏమి చేద్దామంటే, కొనడానికి ఏముందయ్యా మరో లక్ష టన్నులు అయితే కొనండని మూడు వందల కోట్ల రూపాయలు అలాట్ చేశాను. I have allotted Rs.300 crores. కొనండి ప్రతి చివరి గింజ కూడా కొనండి don't go back, మన రైతులు సఫర్ కావద్దని మేము అలాట్ చేశాము. తర్వాత కేంద్ర ప్రభుత్వం సన్నాయి నొక్కులు నొక్కి అప్పుడు మళ్లీ మరో లక్ష టన్నులు కొంటామని వచ్చారు. అది వాళ్లు గొప్ప పని చేసినట్లు సిగ్గులేకుండా మాట్లాడుతున్నారు. చాలా బాధ కలుగుతుంది. ఎమ్ఎస్‌పి ప్రకటించిన కేంద్రం బాధ్యత కాదా? ఎంత పండితే అంత ఇవ్వండని చెప్పాలి కదా? చెప్పరు దానికి మళ్లీ వీళ్లు అడగలేదు, వాళ్లు వచ్చారు అనే మాటలు మాట్లాడుతున్నారు. ఈ సంస్కారం కేంద్రంలో వంద శాతం పోవాలి. I am going to write a letter to the Prime Minister also. ఈ విధంగా అనేక విషయాలలో అనేక రంగాలలో మైనస్‌లో ఉన్న రంగాలు ప్లస్‌లోకి వచ్చాయి. వ్యవసాయ రంగంలో పెట్టుబడులు కాదు, అప్పుడు మైనస్‌లో ఉంటే ఇప్పుడు ప్లస్‌లోకి వచ్చింది. పవర్ మైనస్‌లో ఉంటే ప్లస్‌లోకి వచ్చింది. 2014 సంవత్సరంలో 11.4 శాతం మైనస్‌లో ఉన్న దానిని ప్రస్తుతం 23.7 శాతం ప్లస్‌లో ఉన్నాము. ఇది మా లెక్కకాదు, కాగ్ లెక్క. ఇది కేంద్ర వ్యవసాయ మంత్రిత్వశాఖ వెలువరించిన లెక్క. It is not our account. తెలంగాణ రాష్ట్రంలో మైనస్ 11.4 ఉన్న వ్యవసాయ రంగం నేడు ప్లస్ 23.7 శాతానికి వచ్చింది అంటే 23.7 ప్లస్ 11.4 సుమారు 35శాతం ప్లస్‌లోకి ఈ ప్రభుత్వం తీసుకురావడం జరిగింది. ఇది వ్యవసాయంలో తెలంగాణ రాష్ట్రం సాధించిన ప్రగతి కాదా? Right now, ఎప్పుడూ చరిత్రలో లేని విధంగా రికార్డు బ్రేక్ ఏమంటే నేను గర్వంగా ఈ శాసనసభలో నిలబడి ఒక రైతు బిడ్డగా చెబుతున్నాను. ముప్పై ఎనిమిది లక్షల పందొమ్మిది వేల పైచిలుకు ఎకరాల యాసంగిలో వరినాట్లు వేశారు. ఒక్క వరి పంటను మాత్రమే వేశారు. ఇటీవల నేను తమరికి ఫోన్ చేసి సార్ యాసంగిలో నిజాంసాగర్‌లో సన్న రకాలు పెడతారా అని అడిగితే 50-50 రకం పెడతారని మీరు చెప్పారు.

4.10 సా. అంటే, 225 లక్షల టన్నుల వరిధాన్యం తెలంగాణలో పండబోతోంది. ఇవ్వాళ వ్యవసాయం ఎక్కడి నుంచి ఎక్కడికి పోయింది అధ్యక్షా? అద్భుతమైన ప్రగతి సాధించింది. చిన్న చిన్న మార్పులు తీసుకువచ్చి, సన్న రకాల పంటలు పండించడానికి ప్రోత్సహిస్తే బాగుంటుందని, తెలంగాణ రాష్ట్రంలో రైతులు సన్నధాన్యం పండించడానికి విత్తనాలు చాలా విరివిగా రావాలని మొన్ననే అగ్రికల్చర్ యూనివర్శిటీకి నేను చెప్పడం జరిగింది. ఆ ఏర్పాట్లన్నీ జరుగుతున్నాయి. అలాగే

సోనా షుగర్ ఫ్రీ రైస్‌ను ఒక్క పంజాబ్‌లో పండిస్తే, దాని తర్వాత నేడు తెలంగాణలోనే పండిస్తున్నారు. ఈ రైస్‌ను షుగర్ వ్యాధి ఉన్న వారు కూడా బ్రహ్మాండంగా తినవచ్చు. అటువంటి వెరైటీ ఉత్పత్తులను ప్రవేశపెట్టిన ఘనత ఈనాడు తెలంగాణ రాష్ట్రానికి దక్కింది. దానిని కూడా పెద్ద ఎత్తున పండించబోతున్నాం. ఇలా అన్ని రంగాలలో చాలా ఉన్నాయి. ఇలా చెప్పుకుంటూ పోతే నాలుగు గంటల సమయం పడుతుంది, అంత సమయం నేను తీసుకోను. ఎంత చెప్పినా లాభం లేదు. చెప్పి చెప్పి ప్రజలు తిడుతున్నారు గాని, తెలియాల్సిన వాళ్లకు మాత్రం తెలియడం లేదు. ఎక్కువ సమయం తీసుకోను కాని కొన్ని బ్రాడ్ ఫిగర్స్ మాత్రం చెబుతాను.

ఒక రాష్ట్రం యొక్క ధనం పెరుగుతున్నదా, తరుగుతున్నదా ఇండెక్స్‌ని బట్టి చూస్తే మనకు అర్థమవుతుంది. నేను చాలా సార్లు గర్వంగా చెప్పాను, ఇప్పుడు కూడా చెబుతున్నాను. As a Telanganite and as a Telangana CM, I feel proud to say that Telangana - ఈ దేశాన్ని సాకే నాలుగైదు రాష్ట్రాలలో నెంబర్‌వన్ కేటగిరి రాష్ట్రం తెలంగాణ రాష్ట్రం. 2014 నుండి 2019 వరకు ఐదేళ్లలో కేంద్రానికి రాజ్యాంగపరంగా లభించిన అధికారాల వల్ల, రకరకాల ట్యాక్సుల ద్వారా మన రాష్ట్రం నుంచి కేంద్రానికి వెళ్లిన డబ్బు రూ.2,72,926కోట్లు. It is huge money which goes in. Though, our population constitutes a small percentage, we contribute this much. అంటే తెలంగాణ తనని తానుగా పునర్నిర్మాణం చేసుకుంటూ we are playing a greater role in the nation building process also. మన వాటా కేంద్రం ఇచ్చేది కాదు, కేంద్రం నుంచి వచ్చేది కాదు. కేంద్రం దయాదాక్షిణ్యాలు ఏమి లేవు. Constitutional framework. కేంద్రం వసూలు చేసే పన్నులలో రాష్ట్రాలకు రావలసిన వాటాలో భాగంగా ఐదేళ్లలో రూ.1,12,854 కోట్లు మన రాష్ట్రానికి ఇవ్వడం జరిగింది. కేంద్ర ప్రభుత్వం మన రాష్ట్రం నుంచి రూ.1,60,072కోట్లు వసూలు చేయడం జరిగింది. ఇప్పుడు కేంద్రం ఇచ్చే భిక్షం మీద తెలంగాణ బతుకుతుందా? తెలంగాణ కేంద్రానికి కంట్రిబ్యూట్ చేస్తుందా? ఏ రకమైన గ్రోత్ ఇండికేషన్ ఇది అనే విషయం దయచేసి ఆలోచించాలని నేను కోరుతున్నాను. అసలు కేంద్రం ఇస్తామన్న డబ్బులు కూడా ఇవ్వడం లేదు. చాలా సమస్యగా తయారైంది. అప్రాప్రియేషన్ బిల్లు కాబట్టి చాలా స్పష్టంగా చెప్పాను.

భట్టి విక్రమార్క గారు ఇంతకు ముందు మాట్లాడుతూ, పన్నుల వాటాలో కోతలు విధించారు, రూ.20,583 కోట్లు ఇస్తామని రూ.15,988కోట్లు మాత్రమే ఇచ్చామని అంటున్నారు, ఇప్పుడు రూ.4,597 కోట్లు కోత విధించారని అన్నారు. ఇదీ నిన్న వాళ్లు మనకు ఇచ్చిన బహుమానం. మాకు బతుకేందీ, మీరు చెబితేనే మేము పథకాలు ప్రవేశపెట్టాం, మళ్లీ మీరే వచ్చి ఇక్కడ బాగా డైలాగులు కొడతారు, ఏమి చేయాలని అంటే, రూ.1,435కోట్లు అప్పు తెచ్చుకోండి అందుకు అనుమతి ఇస్తామని కేంద్రప్రభుత్వం ఫైనల్‌గా చెప్పింది. అంటే మన చేతులు మన నెత్తిమీద పెడుతున్నారు. అప్పుడైతే ఆ డబ్బులు మనమే కట్టుకోవాలి కదా! ఇదీ కేంద్రం నిర్వాకం. 15th Finance Commission పన్నుల వాటా తగ్గించింది. ఈ కమీషన్ ద్వారా రూ.723కోట్లు స్పెషల్ గ్రాంటు క్రింద మన రాష్ట్రానికి ఇవ్వాలని రికమెండ్ చేస్తే, దానిని పక్కకు పెట్టేసింది. ఇవన్నీ జరిగినప్పటికీ తెలంగాణ నిలద్రొక్కుకుంటూ తనకు తానుగా ముందుకు పోతోంది.

భట్టి విక్రమార్క గారు కొన్ని విషయాలు చెప్పారు. It is a question of understanding of things. It is a question of economic wisdom. ఆర్థికపరమైన అవగాహన గురించి ఎన్నోసార్లు ఇదే సభలో చెప్పాను, అయినా మళ్లీ చెప్పవలసి వస్తోంది. అప్పులు అనే మాట 1940 సంవత్సరంలో వచ్చింది. ఈ డైలాగ్ ఎక్కువ కమ్యూనిస్టు పార్టీలు మాట్లాడుతాయి. ఇలా మాట్లాడి పాపం వారు ఎక్కడికి పోయారో మనకు తెలుసు. అదే పాత చింతకాయ పచ్చడి. అభివృద్ధి చెందిన దేశాలు, అద్భుతంగా ముందుకు వెళుతున్నాయి.

నేను మళ్లీ ఒకసారి చెబుతున్నాను. ప్రపంచ దేశాలలో అగ్రరాజ్యం ఏదని ఎవరిని అడిగినా అమెరికా అని చెబుతారు. ఎక్కువ అప్పులు ఉన్న దేశం ఏదంటే, అది అమెరికా. వాళ్లు ఏమైనా తెలివి తక్కువ వాళ్లా? హిరోషిమా, నాగసాకి బాంబు దాడులకు కుదేలైపోయి, కకావికలం అయిపోయినప్పటికీ జపాన్ ఇవ్వాళ జి.ఎస్.డి.పి.కి ఎగెనెస్ట్‌గా 400 శాతం లోన్స్ తీసుకుని ఈనాడు ప్రపంచాన్ని శాసించే దేశాలలో ఒకటిగా తయారైంది. 20 అగ్ర రాజ్యాలలో ఎకనామిక్ పవర్ ఉన్న దేశాలు ఏవంటే అమెరికా, చైనా, జపాన్ అని చెబుతారు. అందులో జపాన్ 3వ నెంబరో, 4వ నెంబరో ఉంటుంది. వాళ్లు కూడా తెలివి తక్కువ వాళ్లేనా? తెచ్చిన అప్పులు ఎగ్గొడితే అది పాయింట్ అధ్యక్షా. తెచ్చిన అప్పును మేము క్యాపిటల్ ఎక్స్‌పెండీచర్ క్రింద ఖర్చు పెడుతున్నాం. లక్ష కోట్లు ఇరిగేషన్ ప్రాజెక్టు మీద పెట్టామండి. తెలంగాణ ప్రజలు, రైతాంగం సృష్టించే వెల్త్‌లో పంటలు పండితే, రెండు సంవత్సరాలలో ఆ లక్ష కోట్లు క్లియర్ అయిపోతుంది. అదీ మేము చేసిన పని. మిగిలినదంతా మనకు మిగిలిపోతుంది.

భట్టి విక్రమార్క గారు లెక్కలు తెలివిగా చెబుతారు. మొన్న చిలుకూరు గ్రామ పంచాయతీ లెక్క చెప్పారు. ట్రాక్టర్ కొనడానికే రూ.9 లక్షలు అవుతుందని అన్నారు. ఎవరైనా ట్రాక్టర్ సంవత్సరానికి ఒకటి చొప్పున ఐదేళ్లు కొంటారా సార్? ప్రభుత్వం ఇచ్చే నిధులు 5 సంవత్సరాల పాటు వస్తుంది. సంవత్సరానికి ఒకసారి రూ.18 లక్షలు వస్తుందని వారు లెక్క చెప్పి, ఇందులో రూ.9 లక్షలు ట్రాక్టర్‌కే పోయాయని, హల్లికి హల్లి, సున్నకు సున్న ఏమి లేదన్నారు. అధ్యక్షా, ఒక సంవత్సరం మాత్రమే ట్రాక్టర్ కొంటాడు. పంచాయతీరాజ్ మంత్రి గారికి గాని, కలెక్టర్లకు గాని, డిపిఓలకు గాని చెప్పింది ఏమిటంటే, రైతులు రెండు, మూడు సంవత్సరాలలో వాయిదాల పద్ధతిలో పన్నులు చెల్లించే విధంగా పెట్టండి, ఒకే సంవత్సరంలో కట్టే విధంగా వారికి భారం వేయొద్దని చెప్పాం. అదే విషయాన్ని భట్టిగారు ఇంకో రకంగా చెప్పారు. ఎట్లా అయితే ఏముంది. మొత్తానికైతే లెక్క కలిపాడు. ప్రభుత్వం రూ.18 లక్షలు ఇచ్చింది, అది అక్కడికక్కడే అయిపోయిందని చెప్పారు. వారి పద్ధతులో వారు చేశారు.

అప్పుల విషయానికి సంబంధించి ఇంకొక మాట చెబుతాను. 23 జిల్లాల ఆంధ్రప్రదేశ్ సుమారు రూ.36 లక్షల కోట్లు బడ్జెట్‌లో ప్రవేశపెట్టడం జరిగింది. మన 10 జిల్లాల తెలంగాణ రాష్ట్రం ఈ సంవత్సరంలో దానికి సరిసమానంగా ఖర్చుపెట్టడం జరిగింది. మనం ఎక్కడి నుండి ఎక్కడికి చేరుకున్నాం? దానికి సంబంధించిన లెక్కలు తమరి ముందు ఉన్నాయి. నిన్ననే తమరి సప్లమెంటరీ బడ్జెట్ శాంక్షన్ చేశారు. ఇది గ్రోత్ కాదా! సరాసరి డబ్బులు అయిపోతే 117 శాతం పోతుంది. ఆ గ్రోత్ గురించి చెప్పమంటే, ఆ విషయం గురించి చెప్పం, అప్పుల గురించి మాత్రమే చెబుతామని అంటారు. ఆదాయాలు రాకూడదు. భట్టి విక్రమార్క గారు ఎంత గొప్పగా చెబితే, అవును నిజమే వీళ్ల ప్రభుత్వం చాలా పవిత్రంగా ఉందని ప్రజలు అనుకోవాలి. మీ కాంగ్రెస్ ప్రభుత్వం చరిత్రలో ఏనాడైనా మద్యాన్ని బంద్ చేసిందా? వారి కాలంలో మద్యం షాపే లేనట్లు, బెల్ట్ షాపే లేనట్లు, మొత్తం పవిత్రంగా ఉన్నట్లు చెబుతున్నారు. ఎట్లా సార్, ఆనాడు మేము లేమా? నేను కూడా 35 సంవత్సరాల నుండి అపోజిషన్‌లో ఉన్నాను, అధికారంలో ఉన్నాను. ఎక్కడ ఏ షాపులు ఉన్నాయో మాకు తెలియదా?

శ్రీధర్‌బాబు గారు ఎట్లా మాట్లాడారంటే, ప్రభుత్వం ఇచ్చేది రూ.2000, లబ్ధిదారుల నుండి తీసుకునేది రూ.17000 అని చెప్పారు. ఇదానండీ లెక్క? అవును ఖచ్చితంగా మద్యం మంచిది కాదు. ఆనాడు ఉమ్మడి రాష్ట్రంలో మాజీ ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి గారు మద్య నిషేధం అమలు చేశారు. అట్టర్‌ఫ్లాప్ అయితే తీసేశారు. తరువాత ఎన్.టి. రామారావు గారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు మద్యం నిషేధం అమలు చేశారు. మళ్లీ అట్టర్‌ఫ్లాప్ అయితే తీసేశారు. విజయ్‌భాస్కర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఇలాగే నిషేధం విధించి, తరువాత తీసేశారు. మనది స్వతంత్ర దేశం కాదు. దేశంలో ఒక రాష్ట్రం. మన రాష్ట్రం చుట్టుపక్కల 500 కిలోమీటర్ల దూరంలో కర్ణాటక, 600 కిలోమీటర్ల దూరంలో మహారాష్ట్ర, 600 కిలోమీటర్ల దూరంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలున్నాయి. ఇలా మనకు చాలా బార్డర్స్

ఉంటాయి. అంతకుముందు ఎన్.టి. రామారావు గారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు మద్య నిషేధాన్ని అమలు చేసిన సమయంలో చూశాం కదా అధ్యక్షా? షాపుల్లో దొరకదు గాని ప్రతి బజారులో మద్యమే అమ్మేది. ఎవ్వరూ ఆపలేదు. వారి కాలంలో భయంకరమైన గుడుంబా బట్టీలు గ్రామ గ్రామానికి వర్ధిల్లుతుండేవి. మేము అవన్నీ తీసేసి, ప్రజలు చావకుండా కాపాడటం జరిగింది. శ్రీధర్‌బాబు గారు చెప్పినట్లు, మేము మద్యాన్ని డిస్కరేజ్ చేయాలని ధరలు పెంచాం. అవసరమైతే మళ్లీ పెంచుతాం.

(అధికార పార్టీ సభ్యుల హర్షధ్వానాలు)

'తాగినోడే కట్టే తాళ్ల పన్ను' అని ఆ భారాన్ని వాళ్లే భరిస్తారు. మొన్ననే మద్యం ధరలు పెంచాం. మేము డిస్కరేజ్ చేసినట్లా? చెప్పాలనుకుంటే ఇటు చెప్పవచ్చు, అటు చెప్పవచ్చు. బెల్ట్‌షాపుల గురించి హౌస్‌లో నిన్న ఎక్సైజ్ మినిష్టర్ గారు చెప్పారు. ఆ అంశం గురించి నేను పొద్దున పేపర్లో చదివాను. వేల సంఖ్యలో కేసులు పెట్టామని చెప్పారు. కచ్చితంగా కేసులు పెడతారు. గ్యారంటీగా ఆ ప్రయత్నం చేస్తారు.

4.20 సా. రెండు మూడు విషయాలు హుందాగా చెబుతున్నాను. ఒకటి విద్యుత్తు చార్జీలు, రెండవది ఆర్టీసీ చార్జీలు, మూడువది నిరుద్యోగ యువతను మోసం చేయడం. ఏ ప్రభుత్వం వచ్చినా కచ్చితంగా ఆర్టీసీ చార్జీలు పెంచుతూనే ఉంది. కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నప్పుడు అందులో నేను కూడా భాగస్వామిగా ఉన్నాను. కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నప్పుడు బస్ చార్జీలు పెంచారు. తమరు కూడా అప్పుడు నాతోపాటు తెలుగుదేశం పార్టీలో ఉన్నారు. పార్టీ నుంచి ఆదేశాలు రాగానే ఉదయాన్నే నాలుగు గంటలకు డిపోల ముందు ధర్నా చేయాలి. కాంగ్రెస్ ఓడిపోయిన తరువాత తెలుగుదేశం ప్రభుత్వం వచ్చింది. వారు ఏమైనా తగ్గించారా? తగ్గించలేదు. ప్రతిసారి ఇదొక స్టీరియోఫోనిక్ డ్రామాలాగా తయారైంది. ఖర్చు ప్రజలు భరించలేనంతగా ఉంటే, తగదప్పని ఇబ్బంది ఉంటే అప్పుడు మాట్లాడాలి గానీ, అది కామన్‌గా జరిగేది. అది రోటీన్. మన విద్యుత్ సంస్థలల్లో యాభైవేల మందికి పైగా పని చేస్తున్నారు. భారతదేశంలో ఎక్కడాలేని విధంగా 24గంటలు నాణ్యమైన విద్యుత్తును మనం అందిస్తున్నాం. ఆ పీడ నుంచి రాష్ట్రం బయట పడింది. తమ ద్వారా గౌరవ సభ్యులను, రాష్ట్ర ప్రజానీకానికి ఒకటే మాట మనవి చేస్తున్నా, 24గంటలు వస్తున్న నాణ్యమైన విద్యుత్తును ఇలాగే కాపాడుకుందామా? చార్జీలు పెంచుతాం, తప్పదు. బాజాప్తా పెంచుతాం బరాబర్ పెంచుతావుని నేను చెప్పనిదానికి గౌరవ సభ్యులు చెబుతున్నారు. ఇప్పుడు కూడా చెబుతున్నా కదా, I am not going back. We don't go. We are not cowards. Mr. Bhatti Vikramarka, we are not cowards, what we say we stand by it strictly. అధ్యక్షా, చార్జీల సవరణ చేయవల్సి వస్తుంది. కొంత పెంచవలసి వస్తుంది. తప్పకుండా పెంచుతామని చెప్పిన. దానిని మాయ మశ్చింద్ర చేయడం లేదు కదా. ఉన్నది ఉన్నట్లుగా చెప్పడానికి ధైర్యం కూడా కావాలి. యాక్షన్‌చేసి ప్రజలను మోసం చేయడం ఎందుకు. మేము మోసం చేయదలచుకోలేదు. ఏ పార్టీ వారికైనా కావచ్చు ఒకటే సూటి ప్రశ్న. ఇంకెంత కాలం నిరుద్యోగ యువకులను మోసం చేస్తాం? వారిని అనవసరంగా జులాయిలుగా తయారు చేస్తున్నాం. ప్రతిపక్షం వారికి ఇది ఒక స్టీరియోఫోనిక్. Yes Sir, I am feeling very bad. రాజకీయాల నుంచి ఈ పద్ధతి పోవాలి. ఎన్ని రోజులు డ్రామాలు ఆడుతాం. నిజమే అయినట్లైతే స్వాతంత్ర్యం వచ్చి డెబ్బై సంవత్సరాలు గడిచిపోయింది. తెలంగాణలో ఇచ్చిన ప్రభుత్వ ఉద్యోగాలు ఎన్ని? It is a serious matter. తెలుగుదేశం, కాంగ్రెస్ పార్టీ వారు పరిపాలించారు వారు ఎందుకు ఇవ్వలేకపోయారు. కోటి మూడు లక్షల కుటుంబాలు ఇంతకు ముందు ఉండేది. ఈ మధ్య కనీసం ఇంకో పది లక్షల కుటుంబాల పెరిగి ఉంటాయి. సుమారు ఒక కోటి ఇరవై లక్షల కుటుంబాలు ఉండే తెలంగాణలో, 70 సంవత్సరాల చరిత్రలో తెలుగుదేశం, కాంగ్రెస్ పార్టీ వారు ఇచ్చిన ఉద్యోగాలు ఎన్ని? వారు 50 లక్షల కుటుంబాలకు ఉద్యోగాలు ఇస్తే మేము ఏమైన తీసేశామా? రికార్డులు లేవా? దీనికి శశబిషలు ఎందుకు?

మొత్తం కలిస్తేనే మూడు లక్షల చిల్లర. పది ఇరవై వేలు ట్రాన్సిట్‌లో ఉంటాయి. కొన్ని కోర్టు కేసులని రకరకాల కారణాలు ఉంటాయి. ఒక సమయంలో పదివేలు ఎక్కువో, తక్కువో ఇస్తుంటారు. అంతకు మించి మనం ఇవ్వలేని వాటిని మనం భ్రమింపచేసి, ఇస్తారని నమ్మించడం ఎందుకు? మేము ప్రభుత్వం మీకు అప్పచెబుతాం మీరు ఇస్తారా యాభై లక్షల కుటుంబాలకు ఉద్యోగాలు?

(మైక్ లెకుండా గౌరవ సభ్యులు మల్లు భట్టి విక్రమార్క కచ్చితంగా ఇస్తాం)

మిమ్ములను నమ్మితే శంకరగిరి మాన్యాలే. డెబ్బై సంవత్సరాలల్లో ఇచ్చారని ఇప్పుడిస్తారు. ఇంతకన్నా మోసం ఉంటుందా సార్? ఇంతకన్నా ఆత్మ వంచన ఉంటుందా? మేము అధికారంలోకి వచ్చి ఆరు సంవత్సరాలు అవుతుంది. వారు ఉన్నది యాభై సంవత్సరాల కాలంలో ఎందుకు ఇవ్వలేకపోయారు? మీకు ఇచ్చే ఉద్దేశం ఉంటే ఆ కాలంలో ఎందుకు ఇవ్వలేదు? In 50 years of your Congress Rule, why did not you give, please tell me? Where is the answer? వారు ఏమైనా ఉంటే చివరగా అడగవచ్చు. నేను ఏమి నిందించడం లేదు. నిరుద్యోగ యువతను మోసగించడం ఇంకా కొనసాగించడమనేది ధర్మం కాదు. ఇప్పటికైనా మానుకుంటే వారికి మంచిది. ఇది సమాజానికి మంచిది కాదు. ప్రజాస్వామ్యంలో మీ ప్రభుత్వం కూడా రావచ్చు. ఎవ్వరు కూడా ఉద్యమ సమయంలో చెప్పలేదు, ఎక్కడా చెప్పలేదు. ఉద్యమ నాయకుడిని నేనే. ఎవరో నాయకత్వం వహిస్తే నేను కొత్తగా రాలేదు. ఎప్పుడు పొరపాటున కూడా చెప్పలేదు. ఒకటే ఒక మాటచెప్పాము. పార్లమెంటులో కూడా వాదించాము. ఇదే సభలో కూడా వాదించాము. ఆంధ్రప్రదేశ్ నుంచి విడిపోతే లక్ష కుటుంబాలకు ఉద్యోగాలు వస్తాయని చెప్పాము. అంతకంటే ఎక్కువ ఉద్యోగాలు ఇచ్చాము. ఇంకా ఇవ్వబోతున్నాము. అలా అబద్ధాలు చెబితే ఇంత ధైర్యంగా మాట్లాడుతానా అధ్యక్షా? ప్రజలు మాకు ఓటు వేస్తారా? వారు ఇప్పటికీ కూడా సమీక్ష చేసుకోవడం లేదంటున్నాను. ఉన్నది ఉనట్టు చెబితేనే ప్రజలు గౌరవిస్తారు. మేము చెబుతున్నాం కాబట్టి మాకు గౌరవం దొరుకుతుంది.

యావత్ భారతదేశంలోనే ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ కింద చేపట్టిన పనుల వివరాలు శాసనసభకు సమర్పించిన మొట్టమొదటి ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రప్రభుత్వం. First Government in India and first Government in the State also. ఐదు రూపాయలు, పదిహేను రూపాయలు ఉంటే కూడా పెన్‌డ్రైవ్‌లో పెట్టి బాజాప్తాగా గౌరవ సభ్యులందరికి ఇచ్చాము. You can check up. Information is with you. You please examine. ఏవైనా తప్పులు ఉంటే ఇవ్వండి. ఎక్కడ తప్పు చేశామే చెప్పండి. We are ready. గౌరవ శాసన సభ్యులు భట్టి విక్రమార్కగారు మంచి సూచన చేశారు. I agree with you. అపెక్స్ కమిటీకి మీరే ఉండి రివ్యూ చేయమన్నారు. Definitely, I will do that. వంద శాతం చేస్తాము. ఒక సంవత్సరం ఖర్చు చేయకపోతే ల్యాప్స్ కాకుండా తరువాతి సంవత్సరంలో కలిపే విధంగా పెట్టాము. ఇలాంటి చట్టాన్ని మా ప్రభుత్వం మాత్రమే తెచ్చింది. ఇంతకుముందున్న చట్టానికంటే మెరుగైన చట్టాన్ని తీసుకువచ్చాము. చిత్తశుద్ధితో ఆ వర్గాలకు న్యాయం జరగాలని చేశాము. వందశాతం ఆ విధంగానే చేస్తాము.

